


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA
RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 91 | 17-06-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00




## అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం

అయినా పలు రకాల అనుమానాలు చక్కర్లు


ఇరాన్‌కు 300 మిలియన్ డాలర్ల పరిహారం అంటూ వార్తలు

అలాంటిదేమీ లేదని ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్

అణ్వాయుధాలపై ఖచ్చితమైన ఒప్పందం కోసం పట్టు

అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరినప్పటికీ ఇంకా అనుమానాలు తొలగడం లేదు. అయితే అణ్వాయుధాలను కలిగి ఉండబోమని ఇరాన్ అంగీకరించినట్లు సోమవారం డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఇక తమ శాంతి ఒప్పందంలో భాగంగా ఇరాన్‌కు 300 మిలియన్ల డాలర్ల ఇవ్వనున్నట్లు వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. ట్రంప్ తన ట్రుత్ సోషల్‌లో ఈ మేరకు స్పందించారు. ఇరాన్‌తో కుదిరే డీల్‌లో.. అణ్వస్త్రాలను డెవలప్ చేయబోమని ఆ దేశం అంగీకరించ నున్నట్లు ట్రంప్ చెప్పారు.

2



## యుద్ధమేఘాలు తొలగడంతో ధరలకు మళ్లీ రెక్కలు

క్రమంగా పెరుగుతున్న బంగారం ధరలు

అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిన నేపథ్యంలో బంగారానికి మళ్లీ డిమాండ్ పెరుగుతోంది. ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టడంతో ద్రవ్యోల్బణం భయాలు తొలగిపోయాయి. దీంతో, వడ్డీ రేట్లను అమెరికా ఫెడరల్ రిజర్వ్ పెంచే అవకాశాలు తక్కువని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు.

తమ పెట్టుబడులను యూఎస్ ట్రెజరీ బాండ్‌ల నుంచి మరింత లాభదాయకమైన బంగారం వైపు మళ్లిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా బంగారం ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయని అంటున్నారు. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, మంగళవారం ఉదయం 6.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,51,540గా ఉంది.

2

## ప్రతి దశపై వ్యవసాయ శాఖకు పూర్తి

# అవగాహన ఉండాలి

2 లో..

- ఉన్నతాధికారులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలి
- 7 రకాల సన్న వడ్లకు సబ్సిడీలో విత్తనాలు..
- ప్రభుత్వ నిర్ణయం..
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు విత్తనాల సరఫరా మొదలుకొని పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్ల వరకు ఒక సమగ్ర ప్రణాళికను, నిర్దిష్ట కార్యాచరణను అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం, హైదరాబాద్‌లోని ఎంసిఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో వ్యవసాయ శాఖపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పంట వేసిన నాటి నుంచే రైతుల వివరాల నమోదు, దిగుబడి అంచనాలు తదితర ప్రతి దశపై వ్యవసాయ శాఖకు పూర్తి అవగాహన ఉండాలని సీఎం ఈ సందర్భంగా స్పష్టం చేసినట్లు ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి.






## తెలంగాణ అభివృద్ధిపై

# తమకెవరూ పాఠాలు అవసరం లేదు



2

- తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మా చిత్తశుద్ధి మాకుంది
- హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం
- తాము అడ్డుకుంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవు
- అన్ని విధాలుగా అనేక కార్యక్రమాలు చేపట్టాం
- రేవంత్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన కిషన్ రెడ్డి



## ఆదాయానికి మించిన ఆస్తులు

ల్యాండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ నరహరి ఇంట్లో ఏసిబి సోదాలు

భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తింపు

2



## అన్నలు లేరని అలుస్తే తీసుకుంటే ఖబర్దార్

2

ఇప్పుడు వారంతా మా పార్టీలోనే ఉన్నారు
సింగరేణిలో అక్రమాలను నిలదీస్తూనే ఉంటాం
బొగ్గుబాయి బాటలో కవిత వెల్లడి

## సీఎం రేవంత్ వ్యాఖ్యలపై

# బండి ఆగ్రహం



2

తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మెట్రో విస్తరణను అడ్డుకోవాల్సిన ఖర్మ పట్టలేదన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మెట్రో ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం కిషన్ రెడ్డికి లేదన్నారు. అర్థంలేని ఆరోపణలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ సర్టిఫికెట్ తమకు అవసరం లేదని వ్యాఖ్యానించారు.

# నీట్ రీ ఎగ్జామ్‌తో అప్రమత్తం

### టెలిగ్రామ్ యాప్‌పై కేంద్రం ఆంక్షలు

న్యూఢిల్లీ,

నీట్ 2026 రీ-ఎగ్జామినేషన్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్షను సురక్షితంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు టెలిగ్రామ్ యాప్ యాక్సెస్‌పై తాత్కాలిక ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది. ఐటీ చట్టం సెక్షన్ 69ం కింద ఈ చర్యలు తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. జూన్ 22 వరకు భారతదేశంలో టెలిగ్రామ్ యాప్ యాక్సెస్‌పై నియంత్రణ ఉండనుంది. ఈనెల 21న దేశవ్యాప్తంగా నీట్ 2026 రీ-ఎగ్జామ్ నిర్వహించనున్న నేపథ్యంలో, పరీక్ష భద్రతను దృష్టిలో ఉంచుకుని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సిఫార్సు మేరకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే, టెలిగ్రామ్‌లో ఈనెల 30 వరకు మెసేజ్ ఎడిటింగ్ ఫీచర్‌ను పూర్తిగా నిలిపివేయాలని ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. పరీక్ష పూర్తయిన తర్వాత పాత టైమ్‌స్టాంప్‌లతో నకిలీ 'పేపర్ లీక్' ఆధారాలు సృష్టిస్తున్న ముఠాలను అడ్డుకోవడానికే మెసేజ్ ఎడిటింగ్ ఫీచర్‌పై నిషేధం విధించినట్లు తెలుస్తోంది. పేపర్ లీక్ పేరుతో విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న నకిలీ టెలిగ్రామ్ ఛానళ్లపై ఇప్పటికే సైబర్ క్రైమ్ విభాగాలు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అహ్మదాబాద్‌లో 8 టెలిగ్రామ్ ఛానళ్లను నడుపుతూ రూ. 1.5 కోట్ల మోసాలకు పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠాను సైబర్ క్రైమ్ బ్రాంచ్ అరెస్ట్ చేసింది. జూన్ 21న జరగనున్న రీ-ఎగ్జామ్‌కు ముందు ప్రశ్నాపత్రం లీక్ అయ్యిందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాలపై ఎన్‌టిఏ స్పందించింది. అవన్నీ తప్పుడు ప్రచారాలేనని స్పష్టం చేస్తూ, విద్యార్థులు అధికారిక సమాచారం కోసం వెబ్‌సైట్‌ను మాత్రమే అనుసరించాలని సూచించింది.

# యుద్ధమేఘాలు తొలగడంతో ధరలకు మళ్లీ రెక్కలు

### క్రమంగా పెరుగుతున్న బంగారం ధరలు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిన నేపథ్యంలో బంగారానికి మళ్లీ డిమాండ్ పెరుగుతోంది. ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టడంతో ద్రవ్యోల్బణం భయాలు తొలగిపోయాయి. దీంతో, వడ్డీ రేట్లను అమెరికా ఫెడరల్ రిజర్వ్ పెంచే అవకాశాలు తక్కువని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. తమ పెట్టుబడులను యూఎస్ ట్రెజరీ బాండ్‌ల నుంచి మరింత లాభదాయకమైన బంగారం వైపు మళ్లిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా బంగారం ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయని అంటున్నారు. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, మంగళవారం ఉదయం 6.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,540గా ఉంది. 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,38,910ల వద్ద కొనసాగుతోంది. ఏపీ, తెలంగాణలోని ప్రధాన ప్రాంతాల్లో ధరలు దాదాపుగా ఇదే స్థాయిలో ఉన్నాయి. నిన్న దేశంలో మేలిమి బంగారం ధర ఏకంగా రూ.2,450ల మేర పెరిగిన విషయం తెలిసిందే.

# అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం

### అయినా పలు రకాల అనుమానాలు చక్కర్లు

### ఇరాన్‌కు 300 మిలియన్ డాలర్ల పరిహారం అంటూ వార్తలు

### అలాంటిదేమీ లేదని ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్

### అణ్వాయుధాలపై ఖచ్చితమైన ఒప్పందం కోసం పట్టు

**న్యూయార్క్, అక్షరకలం ప్రతినిధి**

అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరినప్పటికీ ఇంకా అనుమానాలు తొలగడం లేదు. అయితే అణ్వాయుధాలను కలిగి ఉండబోమని ఇరాన్ అంగీకరించినట్లు సోమవారం డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఇక తమ శాంతి ఒప్పందంలో భాగంగా ఇరాన్‌కు 300 మిలియన్ల డాలర్ల ఇవ్వనున్నట్లు వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. ట్రంప్ తన ట్రుత్ సోషల్‌లో ఈ మేరకు స్పందించారు. ఇరాన్‌తో కుదిరే డీల్‌లో.. అణ్వస్త్రాలను డెవలప్ చేయబోమని ఆ దేశం అంగీకరించ నున్నట్లు ట్రంప్ చెప్పారు. ఇరాన్, అమెరికా మధ్య ఎంవోయూ కుదిరినట్లు వార్తలు వెలుబడుతున్న విషయం తెలిసిందే. జెనీవాలో శుక్రవారం అధికారికంగా రెండు దేశాల మధ్య సంతకాలు జరిగే అవకాశం ఉన్నది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదటి రోజు నుంచి స్పష్టంగా ఉన్నారని, ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండబోదని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఓ వీడియో సందేశంలో పేర్కొన్నారు. అణ్వాయుధ సేకరణ కోసం



ఇరాన్‌కు అనుమతి ఇవ్వబోమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యహూ కూడా స్పష్టం చేశారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండవద్దు అని దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నానని, దీన్ని జీవిత మిషన్‌గా భావించానని అన్నారు. డీల్ కుదిరినా, కుదరకపోయినా, ఇరాన్ వద్ద న్యూక్లియర్ వెపన్ ఉండబోదన్నారు. ఇజ్రాయెల్ ప్రధానిగా తాను ఉన్నంత కాలం ఇలా జరగబోదన్నారు. అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందంతో పశ్చిమాసియాలో సంక్షోభానికి తెరపడింది. అయితే, ఈ ఒప్పందం ట్రంప్ యంత్రాంగంలో విభేదాలను బయటపెట్టింది. అణ్వాయుధాలు విడిచిపెట్టాలన్న నిర్ణయానికి ఇరాన్ కట్టుబడి ఉంటుందా అనే విషయంపై కొందరు సీనియర్ అధికారులు అనుమానాలు వ్యక్తంచేసినట్లు అమెరికా మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఒప్పందం తుది దశకు చేరుకుంటున్న నేపథ్యంలో..ఇరాన్ ఉద్దేశాలపై నిఘావర్గాల అంచనాలు ఆందోళనను రేకెత్తిస్తున్నాయని సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్ ట్రంప్‌తో సహా ఉన్నతాధికారులను హెచ్చరించారు. ఒప్పందం నేపథ్యంలో శుద్ధి చేసిన యురేనియం విషయంలో ఇరాన్ అధికారుల మధ్య చర్చలకు.. వారు మధ్యవర్తులకు చేరవేస్తున్న సమాచారానికి ఎక్కడా పొంతన లేదని తెలుస్తోందన్నారు. అమెరికా డిమాండ్ చేస్తున్నట్లు అణ్వాయుధాలు విడిచిపెట్టేందుకు ఇరాన్ సిద్ధంగా లేదని నిఘా వర్గాలు సూచిస్తున్నాయని తెలిపారు. రాట్‌క్లిఫ్‌తో పాటు విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ లు కూడా అంతర్గత చర్చల్లో ఇదే ఆందోళనను వ్యక్తంచేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, పశ్చిమాసియా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్‌లు మాత్రం ఒప్పందానికి తమ మద్దతు తెలిపారు. కాగా, వైట్‌హౌస్ అధికారి ఒకరు ఈ వార్తలను ఖండించారు. శాంతి ఒప్పందంపై తుది నిర్ణయం తీసుకునే ముందు ట్రంప్ భిన్నాభిప్రాయాలు పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని కలిగిఉండకూడదని, శుద్ధి చేసిన యురేనియంను వారి వద్ద ఉంచుకోకూడదు అన్న కీలక షరతులతో ఈ ఒప్పందం చాలా స్పష్టంగా ఉందన్నారు. ఈ విషయంపై సీఐఏ, విదేశాంగ శాఖ స్పందించేందుకు నిరాకరించాయి.

# తెలంగాణ అభివృద్ధిపై తమకెవరూ పాఠాలు అవసరం లేదు

### తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మా చిత్తశుద్ధి మాకుంది

### హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం

### తాము అడ్డుకుంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవు

### అన్ని విధాలుగా అనేక కార్యక్రమాలు చేపట్టాం

### రేవంత్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించన కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ అభివృద్ధిపై తమకెవరూ పాఠాలు చెప్పాల్సిన పనిలేదని, ఎవరి కోసమో తాము తెలంగాణ అభివృద్ధికి పాటుపడడం లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా మిగతా మెట్రో రైలు ప్రాజెక్టుల మాదిరిగానే హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం సహకారమందిస్తోందని కిషన్‌రెడ్డి అన్నారు. సాంకేతిక, ఆర్థిక విషయాలపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే ప్రాజెక్టులు సాకారమవుతాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విమర్శల నేపథ్యంలో దిల్లీలో కిషన్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. తాను వద్దంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవని చెప్పారు. మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి అనేక మార్పులను రాష్ట్రానికి కేంద్రం సూచించిందన్నారు. ప్రాజెక్టులను దొడ్డిదారిన ఆపే సంస్కృతి భాజపాకు లేదని.. కాంగ్రెస్‌కే ఉండొచ్చని వ్యాఖ్యానించారు. ఎవరి కోసమూ ప్రాజెక్టులను అడ్డుకోబోమన్నారు.

తెలంగాణ అభివృద్ధి పట్ల మాకు చిత్తశుద్ధి ఉంది. గతంలో మెట్రో ఫేజ్-1కు కేంద్రం రూ.1,250 కోట్లు మంజూరు చేసింది. అనాలోచితంగా, దుందుడుకు ధోరణిలో సీఎం మాట్లాడటం సమంజసం కాదు. నాతో పాటు ప్రధాని మోదీ, కేంద్రానికి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్టిఫికెట్ అవసరం లేదు. మేం రేవంత్‌రెడ్డికి కాదు.. తెలంగాణ ప్రజలకు జవాబుదారీ. రాష్ట్ర అభివృద్ధి కోసం 12 ఏళ్లుగా పనిచేశాం.. ఇప్పుడూ పనిచేస్తాం. ఇచ్చిన హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నాం. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మాకెవరూ పాఠాలు చెప్పనక్కర్లేదన్నారు. తెలంగాణ బిడ్డగా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేశాను. దిల్లీకి వచ్చి రెండుసార్లు ధర్నా చేశాం. బిల్లు ఆమోదం పొందిన తర్వాతే ఏపీ భవన్‌లో ఆమరణ దీక్ష విరమించా. రైల్వేస్టేషన్ల అభివృద్ధి కోసం నాడు కేసీఆర్, నేడు రేవంత్‌రెడ్డికి లేఖలు రాశా. రేవంత్ కోరితే కాకుండా.. కేంద్ర ప్రభుత్వమే బాధ్యతగా తీసుకుని రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులు చేపట్టింది. ఎంఎంటీఎస్ ఫేజ్-2కు నాడు కేసీఆర్ సహకరించలేదు. అయినప్పటికీ ప్రధాని చేతులమీదుగా ప్రారంభించాం. తెలంగాణకు రాదనుకున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీని సాధించాం. రాష్ట్రాల్లో ఏ పార్టీకి చెందిన ప్రభుత్వాలు ఉన్నా అందరికీ కేంద్రం సహకారం అందిస్తోంది. మోదీ ఇస్తుంటే కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారనడం దిగజారుడు రాజకీయాలని మండిపడ్డారు. 50 ఏళ్లు వడ్డీ లేకుండా రాష్ట్రానికి ఇటీవల సాస్కీ రుణాలను కేంద్రం మంజూరు చేసింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు ఏడీబీ రుణానికి కేంద్రం ఎన్వోసీ ఇచ్చింది. ఎన్‌సీడీసీ ద్వారా పదేళ్లుగా తెలంగాణకు రూ.లక్ష కోట్లు మంజూరు చేశాం. ధాన్యం కొనుగోళ్లకు రూ.37వేల కోట్లు మంజూరు చేసి.. ఇప్పటికే రూ.34వేల కోట్లు అందించాం అని కిషన్‌రెడ్డి వివరించారు.తెలంగాణ అభివృద్ధిపై తమకు చిత్తశుద్ధి ఉందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మెట్రో అంశంలో బీజేపీపై బురదజల్లుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన మండిపడ్డారు. మెట్రో రైలు ప్రాజెక్ట్ ఆపాలని తానెందుకు చెబుతానంటూ ఈ సందర్భంగా అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణలో కేంద్రం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. ఒక లక్షా 75 వేల కోట్ల రూపాయలతో రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధి మా బాధ్యత' అని కిషన్ రెడ్డి పునరుద్ఘాటించారు. తనపై సీఎం రేవంత్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ అనాలోచితంగా మాట్లాడుతున్నారన్న ఆయన.. తమకు రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ ఏమీ అవసరం లేదన్నారు. అభివృద్ధి అంశంలో తమకు పాఠాలు నేర్పాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ నేతలకు సూచించారు.

# ప్రతి దశపై వ్యవసాయ శాఖకు పూర్తి అవగాహన ఉండాలి

### ఉన్నతాధికారులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలి

### 7 రకాల సన్న వడ్లకు సబ్సిడీలో విత్తనాలు..

### ప్రభుత్వ నిర్ణయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు విత్తనాల సరఫరా మొదలుకొని పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్ల వరకు ఒక సమగ్ర ప్రణాళికను, నిర్దిష్ట కార్యాచరణను అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం, హైదరాబాద్‌లోని ఎంసిఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో వ్యవసాయ శాఖపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పంట వేసిన నాటి నుంచే రైతుల వివరాల నమోదు, దిగుబడి అంచనాలు తదితర ప్రతి దశపై వ్యవసాయ శాఖకు పూర్తి అవగాహన ఉండాలని సీఎం ఈ సందర్భంగా స్పష్టం చేసినట్లు ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు విత్తనాల సరఫరా మొదలుకొని పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్ల వరకు ఒక సమగ్ర ప్రణాళికను, నిర్దిష్ట కార్యాచరణను అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం, హైదరాబాద్‌లోని ఎంసిఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో వ్యవసాయ శాఖపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పంట వేసిన నాటి నుంచే రైతుల వివరాల నమోదు, దిగుబడి అంచనాలు తదితర ప్రతి దశపై వ్యవసాయ శాఖకు పూర్తి అవగాహన ఉండాలని సీఎం ఈ సందర్భంగా స్పష్టం చేసినట్లు ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. ధాన్యం కొనుగోళ్లలో గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఉన్నతాధికారులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, ఈ నూతన కమిటీకి వ్యవసాయ శాఖ కార్యదర్శి నేతృత్వం వహిస్తారు. ఇందులో వ్యవసాయ శాఖ డైరెక్టర్, పౌరసరఫరాల సంస్థ (సివిల్ సప్లైస్) మేనేజింగ్ డైరెక్టర్, ప్రణాళికా విభాగం కార్యదర్శి సభ్యులుగా వ్యవహరిస్తారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో వచ్చే సీజన్ నుంచే ధాన్యం కొనుగోళ్లు మరింత సాఫీగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోనున్నట్లు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఒక నివేదికలో వెల్లడించారు. రైతు కమిషన్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధరలు (మీస్రా), కోటాలను కచ్చితంగా అనుసరిస్తూ రాష్ట్రంలో పంట ఉత్పత్తుల కొనుగోళ్లు సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పౌరసరఫరాల శాఖ నివేదికల ఆధారంగా, ధాన్యం కొనుగోళ్ల సమయంలో తరచుగా ఎదురయ్యే అకాల వర్షాల బెడద, తూకం, రవాణా, నిల్వ సౌకర్యాలు, మార్కెటింగ్ తదితర అంశాలపై ముందుగానే ఒక కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినప్పుడు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చూడటం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని సివిల్ సప్లైస్ కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధరలు (మీస్రా), కోటాలను కచ్చితంగా అనుసరిస్తూ రాష్ట్రంలో పంట ఉత్పత్తుల కొనుగోళ్లు సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పౌరసరఫరాల శాఖ ") నివేదికల ఆధారంగా, ధాన్యం కొనుగోళ్ల సమయంలో తరచుగా ఎదురయ్యే అకాల వర్షాల బెడద, తూకం, రవాణా, నిల్వ సౌకర్యాలు, మార్కెటింగ్ తదితర అంశాలపై ముందుగానే ఒక కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినప్పుడు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చూడటం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని సివిల్ సప్లైస్ కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు.


# ఆదాయానికి మించిన ఆస్తులు

### ల్యాండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ నరహరి ఇంట్లో ఎసిబి సోదాలు

### భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తింపు

**హైదరాబాద్,**

:ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే పక్కా సమాచారంతో ల్యాండ్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ నరహరి ఇంట్లో ఎసిబి అధికారులు మంగళవారం ఉదయం నుంచి విస్తృత తనిఖీలు చేపట్టారు. నగరంలోని నరహరి నివాసంతో పాటు ఆయనకు సంబంధించిన ఆఫీసులు, బంధువులు, అత్యంత ఆప్తుల ఇళ్లలో ఎసిబి బృందాలు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లోని దాదాపు 10 విభిన్న ప్రాంతాలలో ఈ దాడులు కొనసాగుతున్నాయి. నరహరి తన అధికారిక ఆదాయానికి మించి భారీగా అక్రమ ఆస్తులను కూడబెట్టారనే ఆరోపణలపై ఎసిబి ఈ చర్యలు చేపట్టింది. ఈ తనిఖీల్లో కీలకమైన భూమి పత్రాలు, బ్యాంక్ ఖాతాల వివరాలు, నగదు, బంగారు ఆభరణాలకు సంబంధించిన డాక్యుమెంట్లను అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ దాడులు ఇంకా కొనసాగుతున్నాయి. సోదాలు ముగిసిన తర్వాత పట్టుబడిన అక్రమ ఆస్తుల పూర్తి వివరాలను, వాటి మార్కెట్ విలువను ఏసీబీ అధికారులు అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది.ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో 13 చోట్ల సోదాలు జరుగుతున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. చార్మినార్‌తో సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు జరుగుతున్నాయి. సోదాల్లో భాగంగా భారీగా అక్రమాస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు. ల్యాండ్ డాక్యుమెంట్‌లు, బంగారు ఆభరణాలతో పాటు రూ.1.10 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. నరహరితో పాటు ఆయన తమ్ముడి నివాసంలో సోదాలు కొనసాగుతున్నాయి. తమ్ముడి ఇంట్లోనూ భారీగా ఆస్తులను అధికారులు గుర్తించారు. ఇప్పటికే స్వాధీనం చేసుకున్న ఆస్తుల వివరాలపై అన్నదమ్ముల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. ల్యాండ్ అండ్ సర్వే డిపార్ట్‌మెంట్‌లో మల్టీ జోన్ 2 డిప్యూటీ డైరెక్టర్‌గా నరహరి కీలక విధులు నిర్వహిస్తున్నారు. భూమి సర్వే, సరిహద్దు వివాదాల పరిష్కారం, భూమి స్వాధీనం వంటి కీలక ఉద్యోగ బాధ్యతలను ఆయన నిర్వర్తిస్తున్నారు. గతంలో రంగారెడ్డి జిల్లాకి ఏడీగా కొంకరి నరహరి పనిచేశారు. దీంతో ఆ సమయంలో కూడా భారీగా అక్రమాలకు పాల్పడినట్టు ఏసీబీ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



# అన్నలు లేరని అలుసు తీసుకుంటే ఖబర్దార్

### ఇప్పుడు వారంతా మా పార్టీలోనే ఉన్నారు

### సింగరేణిలో అక్రమాలను నిలదీస్తూనే ఉంటాం

### బొగ్గుబాయి బాటలో కవిత వెల్లడి

**మంచిర్యాల, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తలపెట్టిన భూగర్భగని వద్ద 'బొగ్గుబాయి' కార్యక్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గని ఆవరణలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన కవిత, టీఆర్ఎస్ శ్రేణులు, కార్మికసంఘం నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. గేట్లను తోసుకొని కవిత, పార్టీ శ్రేణులు గని ఆవరణలోకి దూసుకెళ్లారు. 'బొగ్గు బాయి' కార్యక్రమంలో తమను అడుగడుగునా సింగరేణి యాజమాన్యం అడ్డుకుంటుందని, కార్మికులతో కలిసి గేట్ మీటింగ్ పెట్టుకునే హక్కు తమకు ఉందని ఈ సందర్భంగా కవిత అన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికులకు కనీసం తాగునీటి సౌకర్యం కూడా కల్పించకుండా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతోందని ఆరోపించారు. అడవిలో అన్నలు లేరని సింగరేణి యాజమాన్యం కార్మికులను వేధిస్తోందన్నారు. అన్నలు తమ పార్టీలో కూడా ఉన్నారన్నారు. కార్మికులకు ఇబ్బంది కలిగేలా వ్యవహరిస్తే.. ఊరుకునే ప్రసక్తే లేదని, అవసరమైతే న్యాయపరంగా ముందుకెళ్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. కవిత మాట్లాడుతూ..



'గతంలో రాహుల్, రేవంత్, భట్టి సింగరేణిలో పర్యటించలేదా? కార్మికుల సమస్యలు తెలుసుకుంటే తప్పేంటి?. పోలీసులను పెట్టుకుని ఎన్నిరోజులు అధికారంలో ఉంటారు?. కార్మికుల సమస్యలపై టీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుంది' అని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అడవిలో అన్నలు ఉంటే.. అప్పట్లో ఇక్కడ ధైర్యం ఉండేది. సింగరేణి అధికారులు పద్ధతిగా పనిచేసేవారు. అడవిలో అన్నలు లేరని, అడిగే దిక్కులేదని.. సింగరేణి యాజమాన్యం అనుకుంటోంది. కానీ, అడవిలో అన్నలందరూ ఇప్పుడు టీఆర్ఎస్‌లోనే ఉన్నారు. కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తే వెంటాడుతాం అని అన్నారు.

# సిఎం రేవంత్ వ్యాఖ్యలపై బండి ఆగ్రహం

### మెట్రోను అడ్డుకునే ఖర్మ కిషన్‌రెడ్డికి లేదని వెల్లడి

**కరీంనగర్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మెట్రో విస్తరణను అడ్డుకోవాల్సిన ఖర్మ పట్టలేదన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మెట్రో ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం కిషన్ రెడ్డికి లేదన్నారు. అర్థంలేని ఆరోపణలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ సర్టిఫికెట్ తమకు అవసరం లేదని వ్యాఖ్యానించారు. కావాలనే ప్రాజెక్ట్‌పై సిఎం రేవంత్ రెడ్డి పదేపదే అనవసర విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. 'సర్' విషయంలో కాంగ్రెస్ గందరగోళం చేస్తోందని మండిపడ్డారు. బంగ్లాదేశ్ వాళ్లకు ఓటు ఇవ్వాలా అని ప్రశ్నించారు. ఇతర దేశాల వారి ఓట్లను తొలగించాలని కాంగ్రెస్ ఎందుకు డిమాండ్ చేయడం లేదని కేంద్ర మంత్రి నిలదీశారు. మావోయిస్టులు చివరికి సాధించింది ఏంటని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. తుపాకీ గొట్టంతో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని.. అభం శుభం తెలియని మైనర్లు ప్రాణాలు కోల్పోయారన్నారు. చివరికి మావోయిస్టు సంస్థని నిషేధానికి గురయ్యేలా చేశారని వ్యాఖ్యానించారు. తుపాకీ గొట్టం ద్వారా ఏమీ సాధించలేమని మావోయిస్టు అగ్ర నేతలు కూడా గుర్తించారని.. కేంద్రానికి సహకరించి చాలామంది లొంగిపోయారన్నారు. మావోయిస్టులు ఇక లేరని అన్నారు. మావోయిస్టు భావజాలంతో ఏదైనా సాధిద్దాం అనే ఆలోచన ఉన్న వ్యక్తులు ఆ ఆలోచనలను విరమించుకోవాలని సూచించారు. తుపాకీ గొట్టం ద్వారా ఏమీ సాధించలేమని రుజువయ్యిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ఇదిలఅఆవుంటే తెలంగాణలోని అధికార పార్టీ కాంగ్రెస్, ప్రత్యేకించి సీఎం రేవంత్‌రెడ్డి కొంత కాలంగా బీజేపీని లక్ష్యంగా చేసుకుని విమర్శిస్తున్నారు. ప్రత్యేకంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మీద విరుచుకు పడుతున్నారు. ఈ క్రమంలో తమ మీద వస్తున్న విమర్శలకు వివరణలు ఇచ్చుకోవడంతోనే కాషాయ నేతలకు పుణ్యకాలం గడిచిపోతోంది. అందుకే ఇక ఎంత మాత్రం ఉపేక్షించకూడదన్న క్లారిటీకి వచ్చి రివర్స్ అటాక్ మొదలు పెట్టిందని సమాచారం. ఇందులో భాగంగానే బండి సంజయ్ ఎదురుదాడికి దిగిటనట్లు తెలుస్తోంది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతున్న తీరు చూస్తే కూడా రేవంత్‌ను ఎదిరిస్తోంది. తన సహజ శైలికి భిన్నంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ పెద్దల మీద హాటు ఘాటు విమర్శలు చేస్తున్నారంటే అది కచ్చితంగా మారిన పార్టీ వైఖరిలో భాగమేనని అంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో సీఎం రేవంత్ రెడ్డి మీద కౌంటర్ ఎటాక్ చేయకపోతే పార్టీ కేడర్‌లోకి కూడా తప్పుడు సంకేతాలు వెళతాయన్న అభిప్రాయం బీజేపీ నేతల్లో ఉంది. అందుకే ముఖ్యమంత్రి మీద డైరెక్ట్ అటాక్ స్టార్ట్ చేసినట్టు చెబుతున్నారు. ఆట నువ్వు మొదలు పెట్టావు 2028లో ఆ ఆటను మేము ముగిస్తాం. నన్ను తెలంగాణ నుంచి తరిమికొట్టే వాడు ఇంకా పుట్టలేదు? నేను చేతకాని రాహుల్ గాంధీ నాయకత్వం పని చేయడం లేదు.

# భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**మెట్ పెల్లి తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**మెట్ పెల్లి జూన్ 16 (అక్షర కలం)**

జగిత్యాల జిల్లా మెట్ పెల్లి మండలం తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు, ఓటరు జాబితా సవరణ మరియు సాధాబైనామ కు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు. ఎస్.ఐ.ఆర్ లో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని చెప్పారు. నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, తహసీల్దార్ నీత , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ఉపాధి మరియు, శిక్షణ శాఖ......

**మెదక్/ కొల్చారం జూన్ 16(అక్షర కలం):-**

తెలంగాణ ప్రభుత్వ ఉపాధి మరియు శిక్షణ శాఖ హైదరాబాద్ వారు 2026 27 విద్య సంవత్సరానికి ప్రభుత్వ ×ు× /అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో వివిధ ఇంజనీరింగ్ మరియు నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్స్ లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు మెదక్ ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ మెదక్ జిల్లా కన్వీనర్ శ్రీ గుమ్మకొండ శ్రీనివాసులు తెలిపారు . పదవ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు సంబంధిత ట్రేడ్ అర్హతల ప్రకారం దరఖాస్తు చేసుకోవచ్చు ,ప్రవేశాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించబడతాయి. అభ్యర్థుల అధికారిక వెబ్సైట్ ఙఙఙ.వశ్రీఖఅస్త్రుఖు. స్త్రశీఙ.ఱఅ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకుని దరఖాస్తు సమర్పించాలని సూచించారు. తేదీ 01/08/ 2026 నాటికి 14 సంవత్సరాలు పూర్తి చేసిన వారు ప్రవేశాలకు అర్హులు, అభ్యర్థులు =ూ.100 దరఖాస్తు మరియు వెరిఫికేషన్ ఫీజును ఆన్లైన్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది అని తెలిపారు ,ఆన్లైన్ అన్ని ఒరిజినల్



సర్టిఫికెట్లను స్పష్టంగా స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. మెరిట్, రిజర్వేషన్ నిబంధనలు మరియు అభ్యర్థులు ఇచ్చిన వెబ్ ఆప్షన్ల ఆధారంగా సీట్లు కేటాయించబడతాయి అని తెలిపారు ,ఎంపికైన అభ్యర్థులకు నమోదు మొబైల్ నెంబర్ కు ఎస్ ఎం ఎస్ ద్వారా సమాచారం అందజేయపడుతుందని పేర్కొన్నారు, ఒకే దరఖాస్తు ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ లకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎక్కువ సంఖ్యలో ట్రేడ్లు మరియు కళాశాలలకు ఆప్షన్లు ఇవ్వాలని సూచించారు, మొబైల్ నెంబర్, ఈమెయిల్ ఐడి మరియు ఆధార్ నెంబర్ తప్పనిసరి అని, సీటు కేటాయింపైన తర్వాత కోర్సు పూర్తి వరకు మొబైల్ నెంబర్ మార్చరాదని హెచ్చరించారు ,బోనఫైడ్, స్థానిక ,కులం, దివ్యాంగ మరియు దీూజఔ సర్టిఫికెట్లు తెలంగాణ ప్రభుత్వం లేదా అధికృత సంస్థల చేజారీ చేయబడినవే సమర్పించాలని తెలిపారు. ముఖ్య తేదీలు ఐటిఐ/ ఎటిసి ప్రవేశాల తేదీ 30/ 2026 వరకు పొడిగించడం జరిగింది. అర్హులైన విద్యార్థులు ఈ యొక్క ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కన్వీనర్ ప్రిన్సిపాల్ శ్రీ గుమ్మకొండ శ్రీనివాసులు కోరారు.

# జిల్లా లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి 826.34 కోట్ల రూపాయల చెల్లింపులు.... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

**మెదక్/ కొల్చారం జూన్16(అక్షర కలం ):-**



మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి అంకంలో ఉందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈనాటికి 93,373 మంది రైతుల నుంచి 4,08,008,480 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, అందులో 79,147 మంది రైతులకు 826.34 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసిందని ,జిల్లా వ్యాప్తంగా 473 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసి వేశామన్నారు. రైతులు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యాన్ని చివరికింది వరకు కొనుగోలు చేస్తామని మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# జూలై 19నుంచి ఉజ్జయినీ మహంకాళి బోనాలు

**ఆహ్వాన పత్రికను మంత్రి పొన్నంకు అందచేత**

**హైదరాబాద్,**

:తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానం ఆషాఢ బోనాల జాతర మహోత్సవాలకు ముస్తాబవుతోంది. ఈ ఏడాది నిర్వహించబోయే వార్షిక బోనాల జాతర కార్యక్రమాల అధికారిక షెడ్యూల్ వివరాలను ఆలయ చైర్మన్, అర్చక బృందం కలిసి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి అందజేశారు. జాతరను అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించేందుకు వీలుగా ముందస్తు ఏర్పాట్లపై చర్చించేందుకు ఈ వివరాలను మంత్రికి సమర్పించారు. ఆలయ దేవస్థానం ప్రకటించిన అధికారిక షెడ్యూల్ ప్రకారం.. జూలై 19వ తేదీ ఆదివారం సాయంత్రం 4:00 గంటలకు అమ్మవారి ఘటోత్సవం కార్యక్రమంతో ఈ మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. అనంతరం, జాతరలో అత్యంత కీలకమైన ప్రధాన బోనాల ఉత్సవాన్ని ఆగస్టు 2వ తేదీ ఆదివారం తెల్లవారుజామున 4:00 గంటల నుంచే ప్రారంభించనున్నారు.

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి... జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

**అక్షర కలం/ కారేపల్లి:**

పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారి విద్యకు దూరం కాకుండా బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పాఠశాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.మంగళవారం సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ ప్రక్రియను సమీక్షించి, ప్రతి విద్యార్థికి అన్ని సౌకర్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారిని గుర్తించి పాఠశాలల్లో నమోదు చేయాలని తెలిపారు. ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు తీసుకురావాలని



సూచించారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని అన్నారు.పాఠశాల వంటగది, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతతో పాటు పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల నిల్వ, వంట ప్రక్రియ, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, ఆరోగ్య సేవల అమలుపై ఆరా తీశారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలకమని, పిల్లలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి ఎంతో అవసరమని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సింగరేణి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# జగిత్యాలలో నిజామాబాదు ఎంపీ అరవింద్ పర్యటనలో ఎమ్మెల్యే సంజయ్, ఎంపీ. అరవింద్ మధ్య మాటల యుద్ధం....

**జగిత్యాల జూన్ 16 (అక్షర కలం)**

జిల్లా పర్యటనలో భాగంగా రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పల్లె దావఖానా ప్రారంభోత్సవం వేళ ఎంపీ అరవింద్, స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ల అభిమానుల నినాదాలతో రసబసాగా మారింది.. ఈ కార్యక్రమానికి ఇ రుపార్టీల కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.. పార్టీ కార్యకర్తలు నినాదాలు చేయడంతో ఎంపీ అరవింద్ నాతో రాజకీయాలు చేయకండి.. మీరు చేయలేరు కూడా.. ఆ ఫ్లెక్సీ ల పై పెట్టిన ఖర్చు పి హెచ్ సి సెంటర్ కి పెడితే ఊరన్న బాగుపడుద్ది.. ఇకపై ఫ్లెక్సీల పై ఖర్చు పెట్టకండి.. వాటిని గ్రామాల అభివృద్ధికి కేటాయించండి ప్రజల అవసరాల కోసం అవి ఉపయోగపడతాయి.. కాంగ్రెస్ పార్టీలో నాకు తెలియని నాయకులు లేరు..? అసలు ప్రస్తుతం కాంగ్రెస్ లో బ్రీడ్ ఎవరు..? హైబ్రిడ్ ఎవరు అంటూ వ్యాఖ్యానించారు..



నినాదాలు ఆపేయండి.. ప్రస్తుతం జగిత్యాల నియోజకవర్గం విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటుంది.. ఏ పార్టీ కార్యకర్తలు ఏ పార్టీకి సంబంధించిన నాయకునికి జై కొడుతున్నారో అర్థం కావడం లేదు అంటూ సెటర్లు వేశారు..లిమామిడి దళారులు 10 ఎకరాల స్థలం కబ్జా చేశారు..జగిత్యాల పట్టణంలో ఎంపీ అరవింద్ మాట్లాడుతూ జగిత్యాల మున్సిపాలిటీకి అమృత్ వన్ కింద 38. 45 కోట్ల రూపాయలు, రాయికల్ మున్సిపాలిటీకి అమృత్ 2 కింద 15 కోట్లను రూపాయల నిధులు మంజూరు అయ్యాయి.. షో ద కాంట్రాక్టర్స్ పండ్లు దక్కించుకుంది ఇది రేవంత్ రెడ్డి సన్నిహితుని కంపెనీ.. ఆయన దివ్య మహాదేవ్ అనే కంపెనీకి సబ్ కాంట్రాక్ట్ ఇచ్చారు.. అతను పనులు పూర్తి చేయడం లేదు.. గతంలో ఈ విషయంపై నా వ్యక్తిగత సహాయకుడు ఏఈ ని అడిగితే 60% పనులు పూర్తయ్యాయి అన్నారు.. ఇప్పుడు నేను ఏ ఈ కి ఫోన్ చేస్తే బదిలీపై మెట్పల్లి వెళ్లాను అంటున్నారు.. అసలు నియోజకవర్గంలో ఏం జరుగుతుంది..? కలెక్టర్ విధులు ఎలా నిర్వర్తిస్తున్నారు.. దీనిపై దిశ సమావేశంలో కలెక్టర్ సమాధానం చెప్పాలి.. జగిత్యాల పట్టణంలో కూడా అమృత్ వన్ కింద పనులు మొదలు కాలేదు.. నిధులు ఏమయ్యాయి.. ఎమ్మెల్యే తన స్వార్థం కోసం పార్టీ మారడే కానీ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాదు..? కేంద్రీయ విద్యాలయ ఏర్పాట్లు ఎంత గొడవ జరిగిందో అంతకన్నా ఎక్కువ జరుగుతుంది.. 10 ఎకరాలకు ఒక్క సెంటు



భూమి తక్కువ ఇచ్చిన తీసుకునేది లేదు.. సొంత ఇంటి నుండి ఎవరు ఇవ్వడం లేదు కదా..? మామిడి మార్కెట్ దళారులు 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశారు.. అందులో కోట్ల రూపాయలు చేతులు మారాయి.. ఇందులో ఎమ్మెల్యే హస్తముంది.. అందుకే చెల్లగల్లో కేంద్రీయ విద్యాల ఏర్పాటుకు స్థలం ఇవ్వడం లేదు.. సమయం వచ్చినప్పుడు కచ్చితంగా కాంగ్రెస్ సభ్యత్వం తీసుకుంటా... ఎమ్మెల్యే సంజయ్ అరవింద్ మాట్లాడిన తర్వాత జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో కార్యకర్తలు మరియు అభిమానులు నాయకులకు మద్దతు తెలపడం సహజమైన విషయమేనని.. నా గురించి నియోజకవర్గ వ్యాప్తంగా అందరికీ తెలుసు.. పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజా శ్రేయస్సు నా అంతిమ లక్ష్యం.. రాజకీయాల్లోకి రాక ముందు నుండి నాకు ప్రతి గ్రామంతో అనుబంధం ఉంది.. ప్రత్యేకమైన గుర్తింపు ఉంది.. పదవి ఉంటే ఎంత..? పోతే ఎంత.. పదవి లేని రోజుల్లో కూడా పేద ప్రజలకు సేవ చేసిన వ్యక్తిని.. పూర్వం నుండి మాది రాజకీయ కుటుంబం.. ప్రజల మధ్య తిరిగాను.. ప్రజల కోసమే పనిచేస్తున్నాను.. వారే పక్క కాంగ్రెస్ అంటున్నారు కదా ప్రస్తుతం విషయం కోర్టు పరిధిలో ఉంది.. సమయం వచ్చినప్పుడు కచ్చితంగా కాంగ్రెస్ సభ్యత్వం తీసుకుంటా అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు..

# 99 రోజుల ప్రజాపాలన-- ప్రగతి ప్రణాళిక విజయవంతంగా పూర్తి...

## 100 శాతం వరి ధాన్యం కొనుగోలు పూర్తి చేసి రైతులకు రూ.1,238 కోట్ల చెల్లింపులు

## జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల, జూన్ 16 (అక్షర కలం)**

జగిత్యాల జిల్లాలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించిన 99 రోజుల "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో జిల్లాలో 99 రోజుల కార్యక్రమం ధాన్యము కొనుగోల అంశంపై జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.



సత్యప్రసాద్ మాట్లాడుతూ, మార్చి 6న జిల్లాలోని 385 గ్రామాలు, 100కు పైగా మున్సిపల్ వార్డుల్లో గ్రామ, వార్డు సభలు నిర్వహించి 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ప్రారంభంలో పరిశుభ్రత కార్యక్రమాలను మిషన్ మోడ్‌లో చేపట్టి సుమారు 10 వేల పెండింగ్ దరఖాస్తులు, ఫైళ్లను పరిష్కరించినట్లు పేర్కొన్నారు.ఏప్రిల్ 6 నుంచి 11 వరకు ఆరోగ్య అవగాహన వారాన్ని నిర్వహించి ఎయిడ్స్, క్షయవ్యాధి, సీజనల్ వ్యాధులు, మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పోలీసు శాఖ సమన్వయంతో "అరైవ్ అలైవ్" రహదారి భద్రత కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు.సంక్షేమ వారోత్సవాల్లో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీతో పాటు 1,500 ఇందిరమ్మ ఇళ్ల గృహజ్యోతి ప్రవేశ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు జిల్లాలోని పాఠశాలల్లో మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు 100 శాతం పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జూన్ 10 నాటికి కొనుగోళు పూర్తి చేసి, జూన్ 11 నాటికి రైతులందరికీ చెల్లింపులు పూర్తిచేసినట్లు చెప్పారు. కేవలం 45 రోజుల్లో 85,616 మంది రైతుల నుంచి 5,19,156 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి రూ.1,238 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు.రానున్న ఖరీఫ్ సీజన్‌లో కనీసం 2 లక్షల ఎకరాల్లో సన్నబియ్యం సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే ఆయిల్ పామ్, పప్పుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.జిల్లాలో కేంద్రియ విద్యాలయానికి భూమి కేటాయించడంతో పాటు ధర్మపురి, జగిత్యాలలో యంగ్ ఇండియా పాఠశాలల కోసం స్థలాలను కేటాయించినట్లు తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను గుర్తించడం పూర్తయ్యిందని, బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో 18 కొత్త ఆర్టీసీ బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. మహిళల భద్రతకు సంబంధించిన పోష్ (ృూూ) చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు తడి చెత్త--పొడి చెత్త వేరు చేసే విధానంపై ప్రజల్లో చైతన్యం కల్పించినట్లు చెప్పారు.జిల్లాకు ఈ ఏడాది 45 లక్షల మొక్కలు నాటే లక్ష్యం నిర్దేశించినట్లు తెలిపారు. వర్షాలు ప్రారంభమైన వెంటనే మొక్కల నాటకం కార్యక్రమాన్ని చేపట్టి, అన్ని శాఖలకు కేటాయించిన లక్ష్యాలను వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

# సీసీ కెమెరాలు గ్రామానికి రక్షణ వలయం లాంటివి

**పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్**

**అక్షర కలం సిద్దిపేట జూన్ 16:**

ప్రజలకు, పోలీసులకు మధ్య దూరాన్ని తగ్గించి, కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా సిద్దిపేట పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మన పోలీస్ – మన ఊరు" కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ మంగళవారం చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జక్కాపూర్ గ్రామాన్ని సందర్శించారు.గ్రామంలోకి ప్రవేశించిన వెంటనే సీపీ రష్మి పెరుమాళ్.. "సిద్దిపేట సురక్ష నేత్ర" కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 24 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించారు. చిన్నకోడూరు పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల గోడలపై గీసిన ట్రాఫిక్ నిబంధనలు, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన చిత్రాలను సీపీ పరిశీలించి, చిత్రాలు వేసిన పోలీసు కానిస్టేబుల్



పర్శురములును అభినందించారు. అనంతరం, మహిళలకు నిర్వహించిన ట్రాఫిక్, డ్రగ్స్, సైబర్ క్రైమ్ అవగాహన థీమ్ రంగుల రంగోలి (ముగ్గుల) పోటీలను ఆమె ఆసక్తిగా తిలకించారు. గ్రామస్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సీపీ ప్రారంభించారు. ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వృద్ధులకు, అర్హులకు ఉచితంగా కళ్లద్దాలు, నడవడానికి వీలుగా ఉండే చేతి కర్రలు, మోకాళ్ల క్యాప్‌లను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో ముచ్చటించి, వారికి ఎగ్జామ్ ప్యాడ్లను అందజేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు గాను గ్రామ యువతకు, పోలీస్ టీమ్‌కు మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్‌కు సీపీ టాస్ వేసి ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేదికపై ప్రజలకు అవగాహన కల్పించేలా ట్రాఫిక్ నియమాలు, డ్రగ్స్ మహమ్మారిపై లఘు చిత్రాలు ప్రదర్శించారు. స్థానిక విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు,సామాజిక అవగాహన స్కిట్ మరియు గ్రామ యువత రూపొందించిన డ్రగ్స్ అవేర్‌నెస్ షార్ట్ ఫిలిం అందరినీ ఆలోచింపజేశాయి.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ మాట్లాడుతూ అరైవ్ అలైవ్' అని రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నాము , రాంగ్ సైడ్‌లో వాహనాలు నడపడం వల్ల ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనదారులు చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే సురక్షితంగా తమ గమ్యస్థానాలకు, వారి కుటుంబాల చెంతకు చేరుకోవచ్చు. ఇక్కడ మీరు నేర్చుకున్న ట్రాఫిక్ నియమాలను మీ బంధువులకు, స్నేహితులకు కూడా నేర్పించండి." "యువత డ్రగ్స్ మరియు ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలి. తల్లిదండ్రులు ఎల్లప్పుడూ తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిని మంచి మార్గంలో నడిపించాలి. ఒకవేళ ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలై ఉంటే, ఆ సమాచారాన్ని పోలీసులకు అందించండి. మేము వారికి ఉచితంగా డి-అడిక్షన్ (వ్యసన విముక్తి) చేయించి, సమాజంలో మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దుతాం.పూర్వకాలంలో గ్రామాల్లో అందరూ ఎంతో కలిసిమెలిసి ఉండేవారు. కానీ ఈ రోజుల్లో చిన్న చిన్న విషయాలకే నేరాలకు పాల్పడుతున్నారు. గ్రామ పెద్దలు తమ ఐక్యతను, సంస్కృతిని యువతకు నేర్పించి, పల్లెటూరి ప్రశాంత వాతావరణాన్ని కాపాడాలి. మిమ్మల్ని రక్షించడానికి పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదనీ సిపి కోరారు. సభ అనంతరం సీపీ రష్మి పెరుమాళ్ నేరుగా గ్రామ ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# నేలవిడిచి సాము చేస్తున్న ప్రాంతీయ పార్టీలు !

కాంగ్రెస్ నుంచి విడివడి ఏర్పడ్డ ప్రాంతీయ పార్టీలు అన్నీ మళ్లీ కాంగ్రెస్‌లో విలీనం కావాలని, అప్పుడే బిజెపి వ్యతిరేక పోరాటం బలోపేతం అవుతుందని శివసేన ఎంపి సంజయ్ రౌత్ ఈ మధ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. తృణమూల్ కాంగ్రెస్, శరద్ పవార్ పార్టీలను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన ఎందుకు అన్నారో కానీ, బిజెపిని దెబ్బతీయాలంటే కాంగ్రెస్ బలోపేతం కావాలన్న ఉద్దేశ్యంతో అలా అని వుంటారు. రెండు పార్టీల వ్యవస్థ ఉండివుంటే ఇలాంటిదే జరుగుతుంది. ఇష్టమున్న పార్టీలు ఆ రెండు పార్టీల్లో చేరుతాయి. అది బిజెపి లేదా కాంగ్రెస్ కావచ్చు. కానీ భారత ప్రజాస్వామ్యంలో ప్రాంతాయ పార్టీల పాత్రను తక్కువగా అంచనావేయలేం. ఒకప్పుడు కాంగ్రెస్ ఏకఛత్రాధిపత్యంగా, నిరంకుశంగా చేస్తున్న పాలనకు వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీలు పుట్టుకురావడం చూశాం. కమ్యూనిస్టులు పూర్తిగా బలహీనపడి, దేశంలో కమ్యూనిజం అంతం కావడంతో ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు కొన్ని ప్రాంతీయ పార్టలు తమ ప్రభావం చూపుతున్నాయి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ నిరంకుశ పాలనపై ఎన్టీఆర్ తిరుగుబాటు చేశారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడి ఇప్పటికీ బలంగా నిలిచింది. ఇటీవల తమిళనాడులో ద్రవిడ పార్టీలపై యుద్ధం ప్రకటించిన టివికె పార్టీ ఏకంగా అధికారంలోకి వచ్చింది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ప్రాంతీయ పార్టీలు ఇప్పుడు మనుగడ సాగిస్తున్నాయి. ఆయా పార్టీలు కాంగ్రెస్‌లో విలీనం అయితే జరిగేది కాంగ్రెస్ బలోపేతం మాత్రమే. కాంగ్రెస్ దేశంలో కుటుంబ పాలన సాగిస్తున్న పార్టీ. అక్కడ సోనియా, రాహుల్, ప్రియాంకల పెత్తనం తప్ప ఇతరులకు అఇకారం ఉండదు. పేరుకే ఖర్గే జాతీయ పార్టీ అధ్యక్షుడు. ఆయన మాట కూడా చెట్టుబాటు కాదు. అలాంటి పార్టీలో ప్రాంతీయ పార్టీల విలీనం కావాలన్న ఆలోచన సరికాదు. దీంతో ఎలాంటి రాజకీయ ప్రయోజనం ఉండదు. అందువల్ల సంజయ్ రౌత్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం లేదు. ఇకపోతే కాంగ్రెస్ ముక్త భారత్ పిలుపునిచ్చిన మోడీ కూడా కాంగ్రెస్‌ను ఏమీ చేయలేక పోయారు. ఆయా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను కూడా బిజెపి ఏమీ చేయలేకపోతున్నది. దేశంలో ప్రజల ఆదరణ ఉన్నంత వరకు ఏ పార్టీ అయినా ఉంటుంది. బెంగాల్‌ను తీసుకుంటే ప్రాంతీయ పార్టీగా తృణమూల్ విఫలం అయ్యింది. ఒక ఆడబిడ్డ చేతిలో దేశ భద్రతకు భంగం ఏర్పడింది. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఓడిపోయిన కొద్దిరోజులకే చిన్నాభిన్నం అవుతోంది. ఇది స్వయంకృతంగా చూడాలి. అంతమాత్రాన కాంగ్రెస్‌లో విలీనం అయితే, భ్రష్టత్వం కాంగ్రెస్‌కు కూడా అంటుకుంటుంది. ఇకపోతే ఇండియా కూటమిలో ఉన్న పార్టీలు బలమైన వాణిని వినిపించడం లేదు. అందుకే ఎన్‌డిఎ వైఫల్యాలపై గట్టిగా పోరాడ లేకపోతున్నాయి. అధికారమే లక్ష్యంగా అన్ని పార్టీలు రాజకీయాలు నడుపుతున్నాయి తప్ప ప్రజల కోణంలో ఆలోచన చేయడం లేదు. దళితుల గురించి అన్ని పార్టీలు గొప్పలు చెబుతున్నా ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ పూర్తికాలం ముఖ్యమంత్రి అయిన దాఖలాలు లేవు. బెంగాల్లో గతంలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ పరిపాలించినా అవకాశం దళితులకు దక్కలేదు. తమిళనాడులో డీఎంకే అధికారం కోల్పోయినప్పటికీ మరో ప్రాంతీయ పార్టీ అధికారం చేపట్టింది. కేరళలో అధికారం కోల్పోయాక ఇప్పుడు దేశంలో కమ్యూనిస్టు పార్టీలు క్రమంగా కనుమరుగయ్యే స్థితి కనబడు తున్నది. బిహార్‌లో ఆర్జేడీది అదే పరిస్థితి. ఒడిశాలో కూడా నవీన్ పట్నాయక్ బిజూ జనతాదళ్ అదే బాటలో ఉంది. ప్రాంతీయ పార్టీలు ప్రజల్లో బలంగా లేకపోవడం స్వార్థ చింతనతో పాలన చేయడం, ప్రజల ఆకాంక్షలను పట్టించుకోక పోవడం వంటి కారణాలతో కనుమరుగు అవుతున్నాయి. ఉమ్మడి ఎపిలో, ఇప్పుడు విభజిత ఎపిలోతెలుగుదేశం పార్టీ ఇంకా గట్టిగా నిలబడి ఉందంటే అందుకు ప్రజల మద్దతు కారణమని చెప్పాలి. వైఎస్ జగన్ ప్రాంతీయ పార్టీని ప్రజలు నమ్మి ఓటేస్తే ఆయన దానిని నిలబెట్టుకోలేక పోయారు. టిడిపి, ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ కూడా ఫక్తు కుటుంబ పార్టీలుగా మారాయి. అలాగే తెలంగాణలో బిఆర్‌ఎస్ కూడా కేవలం కుటుంబ పార్టీగా మారింది. ఇలాంటి పార్టీలను ప్రజలు దీర్ఘకాలం నమ్మరని గుర్తించాలి. ఈ స్థితిలో ప్రాంతీయపార్టీలు మారాలి. సమాజంలో అన్నివర్గాల ప్రజలను కలుపుకుని పోవాలి. ప్రజల ఎజెండాను తమ లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగాలి. ప్రాంతీయ పార్టీలకు జాతీయ దృక్పథం ఉండాలి. ఆయా రాష్ట్రాల్లో పాలనలో భిన్నత్వం కనిపించాలి. అభివృద్ధిని ఆలంబనగా చేసుకుని ముందుకు సగాలి. లేకుంటే ఆయా పార్టీలను ప్రజలు విసిరి అవత పారేస్తారు. బెంగాల్లో అదే జరిగింది. దేశంలోని ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపిలకు భిన్నంగా పాలన సాగించాలి. ఆయా రాష్ట్రాలను అభివృద్ధిలో ముందు వరసలో నిలబెట్టాలి. జాతీయ పార్టీలకన్నా ప్రాంతీయ పార్టీలే నయమని నిరూపించాలి. ఈ ప్రయత్నంలో తెలుగుదేశం వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ పాలనలో తనదైన ముద్ర వేశారు. దళితులు,గిరిజనులు, బిసిలను రాజకీయంగా ఎంచుకుని వారిని ముందుకు



నడిపించారు. ఓ రకంగా ఆయన విప్లవం సాధించారనే చెప్పాలి. అలాగే ఓటు బ్యాంక్ రాజకీయాలకు పోకుండా అభివృద్ధి రాజకీయాలను చేస్తే ప్రజలు తప్పకుండా ప్రాంతీచయ పార్టీలను ఆదరిస్తూనే ఉంటారు. ఎందుకంటే కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమంత్రులకు స్వేచ్ఛ ఉండదు. జాతీయ పార్టీ కనుక ఢిల్లీ ఆదేశాలను పాటించాల్సి ఉంటుంది. ఈ విషయంలో కాంగ్రెస్ ముందున్నది. చీమచిటుక్కుమన్నా కాంగ్రెస్ ముఖ్యమంత్రులు ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలకు చెప్పాల్సిందే. స్వతంత్ర నిర్ణయాలకు అక్కడ ఆస్కారం ఉండదు. ప్రాంతీయ పార్టీలు జాతీయ ప్రత్యామ్నాయంగా మారితేనే కాంగ్రెస్ , బిజెపిలకు కొంత చెక్ పడుతుంది.

# బాధితుల వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.. ఐజిపి

**వనపర్తి జూన్ 16: అక్షర కలం ప్రతినిధి వై రమేష్**

వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారులతో ఐజిపి సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రజలకు న్యాయం అందించడంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునికి పోలీసులు అండగా ఉన్నారనే నమ్మకం కల్పించాల్సిన బాధ్యత ప్రతి పోలీసు అధికారిపై ఉందని మల్టీ జోన్-2 హైదరాబాద్ ఐజీపీ షానవాజ్ ఖాసీం, ఐపీఎస్., పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, సత్వర పరిష్కార చర్యలు చేపడుతూ మర్యాద పూర్వకంగా, మానవీయ దృక్పథంతో వ్యవహరించడం ద్వారా పోలీసు-ప్రజా సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆయన తెలిపారు.మంగళవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయాన్ని ఐజీపీ షానవాజ్ ఖాసీం, ఐపీఎస్, జోగులాంబ జోన్-7 డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్,తో కలిసి సందర్శించిన జిల్లా పోలీసు పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్, ఐజీపీ, డీఐజీ కు పూలమొక్కలు అందజేసిన స్వాగతం పలికారు. అనంతరం ఐజీపీ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి జిల్లాలో నమోదైన యూఐ, గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ, పోక్సో, కాంటెస్టెడ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తు పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సమీక్ష సందర్భంగా ఐజీపీ మాట్లాడుతూ... పోక్సో మరియు ఎస్సీ/ఎస్టీ కేసుల్లో 60 రోజులలోపు దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. ప్రతి కేసుకు స్పష్టమైన "ప్లాన్ ఆఫ్ యాక్షన్" ఉండాలని, రౌడీ షీటర్లు, కేడీలు, అనుమానితుల కదలికలపై



నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు.విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించాలని, రాత్రి గస్తీని మరింత పటిష్ఠం చేయాలని పేర్కొన్నారు. లాడ్జీలు, పాత నేరస్తులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.గ్రామాల సందర్శనలకు ప్రాధాన్యత పోలీసు అధికారులు, వీఆర్వోలు, బీట్ అధికారులు క్రమం తప్పకుండా గ్రామాలను సందర్శిస్తూ అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సీసీటీఎన్ఎస్ డేటా ఎంట్రీపై ప్రత్యేక దృష్టి పోలీస్ స్టేషన్ రికార్డులను నిరంతరం నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ప్రతి కేసు వివరాలను సీసీటీఎన్ఎస్‌లో సకాలంలో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రికార్డుల నిర్వహణలో 5ఎస్ విధానాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాల నివారణకు చర్యలు సాయంత్రం వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని, రాత్రి గస్తీల ద్వారా ఆర్థిక నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసుల పనితీరుపై ప్రశంసలు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ చేపడుతున్న చర్యలపై ఐజీపీ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించారు. వనపర్తి డిఎస్పీ, శ్రీ గిరిబాబు ఐజిపికి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు, అనంతరం ఐజిపి డిఎస్పీ కార్యాలయంలో మొక్కలు నాటారు. గతంలో వనపర్తి ఏఎస్పీగా పనిచేసిన రోజుల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) రాజేష్ మీనా, ఐపీఎస్, ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డీఎస్పీ, గిరిబాబు, జిల్లా పోలీసు కార్యాలయ ఏఓ,సునంద, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, సుగంధ రత్నం, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, సీసీఎస్ సీఐ, అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌తో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, జిల్లా పోలీసు కార్యాలయ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మామిడిగుండాల సీలింగు భూములను ఆక్రమించడాన్ని నిలుపుదల చేయాలని ధర్నా. ----- ఆవు నూరి మధు, ఎట్టి వీరభద్రం.

**అక్షర కలం / ఇల్లెందు.**

మండలంలోని మామిడి గుండాల సీలింగ్ భూములను భూస్వాములు ఆక్రమించడానికి నిలుపుదల చేయాలని పట్టాలు ఇచ్చిన సీలింగ్ భూములకు హద్దులు చూపించాలని భూపోరాట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లందు పట్టణంలో ప్రదర్శన నిర్వహించి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ ఖాసీం కు వినతిపత్రం అందజేశారు. తొలుత భూపోరాట కమిటీ ఆధ్వర్యంలో ఇల్లెందు కొత్తబస్టాండ్ నుంచి వందలాది మంది ఆదివాసి,గిరిజనులు



ప్రదర్శనగా బయలుదేరి గోవింద్ సెంటర్ మీదుగా తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు,భూపోరాట కమిటీ కన్వీనర్ ఎట్టి వీరభద్రం లు మాట్లాడుతూ ఇల్లందు మండలం మామిడి గుండాల ప్రాంతంలో దొరల ఆధీనంలో ఉన్నటువంటి 4,850 ఎకరాల భూమిలో 2,800 ఎకరాల భూమిని సీలింగ్ కింద తీశారని అన్నారు. ప్రతి ఆదివాసి గిరిజన కుటుంబానికి 5 ఎకరాల చొప్పున 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వం పట్టాలిచ్చిందని అన్నారు.అడవిగా ఉన్న భూమిని మామిడి గుండాల, రాజ్యాతండా,చాపల వారిగుంపు,బోటి గుంపు,మేడికుంట సువర్ణపురం, ధనియాలపాడు,బాలాజీ తండా,సేవ్యా తండా గ్రామాల ప్రజలు అడివిని నరుక్కొని సేద్యం చేసుకుని జీవిస్తున్నారని తెలిపారు. ఈ భూములను గత వారం రోజుల నుండి నెమరగొమ్ముల శ్రీనుబాబు, ఉమామహేశ్వరరావు,శ్యాంసుందర్ రావు అనే భూస్వాములు భూములలో ట్రంచులు కొట్టి చట్టవిరుద్ధంగా భూములను ఆక్రమిస్తున్నారని విమర్శించారు. అధికారులు జోక్యం చేసుకొని అక్రమ పద్ధతిలో చట్టవిరుద్ధంగా ఆదివాసీల భూముల ఆక్రమణకు పూనుకున్న భూస్వాములపై కేసులు నమోదు చేయాలని,సీలింగ్ భూములకు హద్దులు చూపించి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.లేని ఎడల జరగబోయే పరిణామాలకు ప్రభుత్వం, అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సామరస్యంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

సిపిఐ(ఎం-ఎల్ )న్యూ డెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మామిడిగుండాల సర్పంచ్ ఎట్టి రమణ,మాజీ సర్పంచ్ కుంజ కృష్ణ,భూపోరాట కమిటీ,అఖిలపక్షాల నాయకులు ముక్తి సీతారాములు,ఈసం భద్రయ్య,జబ్బా అంజయ్య,బానోత్ వెంకన్న,ఆంగోత్ ఆంజనేయులు,నూనావత్ రాందాస్,చింత భాస్కర్,మోకాళ్ళ పొట్టయ్య,సూర్ణపాక రాంబాబు,ఈసం బొజ్జ య్య,తోలేం నరేష్,సూర్ణపాక ప్రభాకర్,సూర్ణపాక మోహన్ రావు,సూర్ణపాక జంపయ్య,దారావత్ రవి, గుగులోత్ బాలు, గుగులోత్ ధర్మ,కొనుసోత్ లాలుప్రసాద్,మమత, యదల్లపల్లి సత్యం, పొడుగు నరసింహారావు, సూర్ణపాక నాగేశ్వరరావు,కొక్కు సారంగపాణి,నరాటి వెంకటేశ్వర్లు,తోడేటి నాగేశ్వరరావు,ఎట్టి నరసింహారావు,ఎట్టి ప్రశాంత పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జూనియర్ కళాశాల మైదానం లో 9 లక్షల రూపాయలతో వాకింగ్ ట్రాక్,బాత్ రూమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్

**అక్షర కలం/ మహబూబాబాద్:**

మున్సిపాలిటీలోని పక్కన ఉన్న 11వార్డు నందు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం నందు వాకర్స్ కి ఇబ్బంది



కాకుండా వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి మరియు వాష్రూమ్స్ లేక ఇబ్బంది పడుతున్న ప్రజల దృష్ట్యా మరుగుదొడ్లను 9 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే సొంత నిధుల నుండి కేటాయించి అభివృద్ధి పనులను పూర్తి చేసి నేడు మంగళవారం నాడు వాటిని ప్రారంభించుకోవడం చాలా సంతోషమని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని కొంతమంది పెద్దలు చెబుతుంటారు అది ముమ్మాటికి నిజం. ఉదయం లేచిన తర్వాత మానుకోట ప్రజలు మరియు వాకర్స్ అసోసియేషన్ వారు ఉదయం ఈ మైదానంలో వాకింగ్ చేస్తూ ఉంటారు వర్షాకాలం పూట మైదానంలో వర్షపు నీరుతో వాకింగ్ చేయడానికి ఇబ్బందిగా ఉంటుందని వాకర్స్ అసోసియేషన్ వాళ్లు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా దానికి స్పానుకులంగా స్పందించి వారు అడిగినటువంటి వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి మరియు మరుగుదొడ్లకు తన నిధులు కేటాయించి వీలైనంత త్వరలో పనులు పూర్తి చేయమని ఆదేశాలు ఇచ్చారు అదేవిధంగా పనులు పూర్తయ్యాయి నేడు మనం వీటిని ప్రారంభించుకుందాం. కావున ప్రతి ఒక్కరికి తెలియజేయునది ఏమనగా కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజల సమస్యల కోసం పనిచేసే ప్రభుత్వమని నిత్యం ప్రజలకు వెన్నంటే ఉంటుందని ప్రజల దీనిని గమనించాలని రానున్న రోజులో కాంగ్రెస్ పార్టీకి వెన్నంటే ఉండాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను వాకర్స్ అసోసియేషన్స్ అడిగిన వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని అలాగే ఇక ఏమైనా సమస్యలున్న వాటిని కూడా పరిష్కరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.. ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు పనులు పూర్తి చేసినందుకు స్థానిక వార్ సభ్యులు వాకర్స్ అసోసియేషన్ వారు పట్టణ నాయకులు పట్టణ ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు.... ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక వాడు కౌన్సిలర్ బోడ రవి నాయక్, పట్టణ కౌన్సిలర్లు సల్వాడి దిలీప్, పట్టణ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు, పాల్గొన్నారు....

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**అక్షర కలం/ ఖమ్మం/ వైరా:**


ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.మంగళవారం వైరా నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. వైరా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని



అన్నారు. వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి, అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. అంతకు ముందు వైరా మండలం కేంద్రంలో నూతనంగా రూ. 37.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సమన్వయ సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వం వైద్య రంగాల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు.పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్ గౌడ్, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# రికొత్త రికార్డు సృష్టించిన రోహిత్ శర్మ




టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ భారత వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యంత అరుదైన మైలురాయిని అధిగమించి సరికొత్త రికార్డు సృష్టించాడు. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాలలో జరుగుతున్న తొలి వన్డేలో బరిలోకి దిగడం ద్వారా.. భారతదేశం తరపున అత్యధిక వయసులో వన్డే మ్యాచ్ ఆడిన క్రికెటర్‌గా రోహిత్ నిలిచాడు. ఈ క్రమంలో 39 ఏళ్ల 44 రోజుల వయసున్న రోహిత్.. 1989 నాటి మొహిందర్ అమర్‌నాథ్ (39 ఏళ్ల 36 రోజులు) ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టాడు. టీమిండియా స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అరుదైన రికార్డు సాధించాడు. టీమిండియా తరపున వన్డే మ్యాచ్ ఆడిన అత్యధిక వయస్కుడిగా రికార్డు క్రియేట్ చేశాడు. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాల వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో బరిలోకి దిగిన రోహిత్ శర్మ.. భారత క్రికెట్ చరిత్రలో అత్యధిక వయసులో వన్డే మ్యాచ్ ఆడిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈ క్రమంలోనే మోహిందర్ అమర్‌నాథ్‌ను అధిగమించాడు.గతంలో ఈ రికార్డు టీమిండియా మాజీ ప్లేయర్, 1983 వన్డే ప్రపంచకప్ విజేత జట్టు సభ్యుడు మొహిందర్ అమర్‌నాథ్ పేరిట ఉంది. ఆయన 39 ఏళ్ల 36 రోజుల వయసులో 1989లో తన కెరీర్‌లో చివరి వన్డే మ్యాచ్ ఆడారు. తాజాగా ఈ రికార్డును హిట్‌మ్యాన్ అధిగమించాడు. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాలలో జరుగుతున్న తొలి వన్డేలో రోహిత్.. 39 ఏళ్ల 44 రోజుల వయస్సుతో బరిలోకి దిగాడు. 2007లో టీమిండియా తరపున తొలి మ్యాచ్ ఆడిన రోహిత్.. 19 ఏళ్లుగా జట్టులో కొనసాగుతున్నాడు. 2007లో రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్ అరంగేట్రం చేశాడు. కెరీర్‌లో తొలి నాలుగైదేళ్లు తీవ్ర ఒడిదొడుకులు ఎదుర్కొన్నాడు. టీ20 ప్రపంచకప్ 2007 విన్నింగ్ టీమ్‌లో సభ్యుడిగా ఉన్న అతడు.. ఆ తర్వాత అవకాశాలు కోల్పోయాడు. ముఖ్యంగా వన్డే ప్రపంచకప్ 2011లో జట్టులో చోటు దక్కించుకోలేక నిరాశకు లోనయ్యాడు. ఈ సమయంలో ధోనీ నిర్ణయం రోహిత్ కెరీర్‌ను మలుపుతిప్పింది. అప్పటివరకూ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చే.. హిట్‌మ్యాన్‌ను.. ధోనీ ఓపెనర్‌గా బరిలోకి దించాడు. ఇక అప్పటి నుంచి అతడు వెనక్కి తిరిగి చూసుకోలేదు. కీలక ఆటగాడిగా మారడంతో పాటు.. టీమిండియా మేటి కెప్టెన్‌లలో ఒకడిగా రికార్డు క్రియేట్ చేశాడు.వన్డే ప్రపంచకప్ 2023 భారత్ రన్నరప్‌తో సరిపెట్టుకున్నా రోహిత్ మాత్రం తన నాయకత్వ లక్షణాలతో అదరగొట్టాడు. తన సారథ్యంలో టీమిండియాకు టీ20 ప్రపంచకప్ 2024 టైటిల్ అందించాడు. టీ20, టెస్టులకు గుడ్‌బై చెప్పిన రోహిత్ శర్మ.. ప్రస్తుతం కేవలం వన్డేల్లో మాత్రమే ఆడుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027లో ఆడటమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాడు. వన్డే ప్రపంచకప్ టైటిల్ కల నెరవేరాలంటే రోహిత్ శర్మకు.. వచ్చే 18 నెలలు కీలకం కానుంది.



## టీమిండియా తరపున డెబ్యూ చేసిన హర్ష్ దూబె , గుర్నూర్ బ్రార్

భారత్, అఫ్ఘానిస్థాన్ మధ్య ధర్మశాల వేదికగా జరగాల్సిన తొలి వన్డే ఎట్టకేలకు ప్రారంభమైంది. వర్షం కారణంగా టాస్ ఆలస్యం కావడంతో మ్యాచ్‌ను ఇరు జట్లకు 25 ఓవర్ల చొప్పున కుదించారు. టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ మ్యాచ్ ద్వారా టీమిండియా తరపున హర్ష్ దూబె, గుర్నూర్ బ్రార్ వన్డేల్లోకి అరంగేట్రం చేయగా.. గాయం తర్వాత రోహిత్ శర్మ రీఎంట్రీ ఇస్తున్నాడు.భారత్, అఫ్ఘానిస్థాన్ జట్ల మధ్య తొలి వన్డే మ్యాచ్ ఎట్టకేలకు ప్రారంభమైంది. నిజానికి ధర్మశాల వేదికగా మధ్యాహ్నం 1.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కావాల్సింది. కానీ వర్షం అంతరాయం కలిగించడంతో టాస్ ఆలస్యమైంది. చివరకు వరుణుడు కరుణించడంతో అంపైర్లు టాస్ వేశారు. టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. వర్షం కారణంగా మ్యాచ్‌ను 25 ఓవర్ల చొప్పున కుదించారు.ఈ మ్యాచ్‌లో టీమిండియా తరపున ఇద్దరు ప్లేయర్లు డెబ్యూ చేశారు. ఐపీఎల్‌లో సత్తాచాటిన హర్ష్ దూబె , గుర్నూర్ బ్రార్.. భారత జట్టు తరపున తొలి మ్యాచ్ ఆడుతున్నారు. హర్ష్ దూబె ఐపీఎల్ 2026లో సన్ రైజర్స్ తరపున ఆడాడు. 8 మ్యాచులలో 8 వికెట్లు తీశాడు. యశస్వి జైశ్వాల్, ప్రిన్స్ యాదవ్, కుల్‌దీప్ యాదవ్‌కు తుది జట్టులో చోటు దక్కలేదు. రోహిత్ శర్మతో కలిసి శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్ ప్రారంభించనుండగా.. విరాట్ కోహ్లీ 3వ స్థానంలో ఇషాన్ కిషన్ బ్యాటింగ్‌కు దిగనున్నాడు. మరోవైపు తాము టాస్ గెలిచినా.. తొలుత బౌలింగ్ ఎంచుకునే వాళ్లమని అఫ్ఘానిస్థాన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిదీ చెప్పాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక







## కలెక్షన్లలో దూసుకెళ్తున్న పెద్ది

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కించిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పొందుతూ భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ రెస్పాన్స్ అందుకున్న ఈ చిత్రం ఇప్పుడు రామ్ చరణ్ కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచే దిశగా అడుగులు వేస్తోంది.ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా సంచలన వసూళ్లు నమోదు చేసిన 'పెద్ది' తాజాగా మరో కీలక మైలురాయిని అందుకుంది. సినిమా విడుదలై తొమ్మిది రోజులు పూర్తయిన సందర్భంగా చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా కలెక్షన్ల వివరాలను ప్రకటించింది. మేకర్స్ వెల్లడించిన సమాచారం ప్రకారం, 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా తొలి తొమ్మిది రోజుల్లో ఏకంగా రూ.366 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ భారీ వసూళ్లతో రామ్ చరణ్ కెరీర్‌లో 'పెద్ది' రెండో అతిపెద్ద గ్రాసర్‌గా నిలిచింది. ముఖ్యంగా సోలో హీరోగా చరణ్ నటించిన చిత్రాల్లో అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాగా ఇది రికార్డు సృష్టించింది. గ్రామీణ నేపథ్యం, క్రీడా అంశాలు, భావోద్వేగాలతో కూడిన కథ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది.ప్రస్తుతం వీకెండ్ బుకింగ్స్ కూడా ఆశాజనకంగా ఉన్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'పెద్ది' త్వరలోనే రూ.400 కోట్ల గ్రాస్ క్లబ్‌లోకి చేరడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వీకెండ్ ముగిసే నాటికి ఈ చిత్రం 400 కోట్ల మార్కును అందుకుంటుందా లేదా అనే అంశంపై సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ప్రస్తుతం మార్కెట్‌లో పెద్ద సినిమాల పోటీ లేకపోవడం, కుటుంబ ప్రేక్షకుల మద్దతు కొనసాగుతుండటం 'పెద్ది'కి అదనపు బలంగా మారింది.ఈ చిత్రంలో రామ్ చరణ్ నటనకు ప్రేక్షకులతో పాటు విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు లభిస్తున్నాయి. పాత్రలో ఆయన చూపించిన భావోద్వేగాలు, క్రీడాకారుడిగా చేసిన పరివర్తన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా కథను తెరకెక్కించిన తీరు కూడా ప్రత్యేక ప్రశంసలు అందుకుంటోంది.

## ఓ సుకుమారి... టీజర్ విడుదల

తిరువీర్, ఐశ్వర్య రాజేశ్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓ..! సుకుమారి'. భరత్‌దర్శన్ దర్శకుడు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై తెరకెక్కుతున్న చిత్రమిది. మహేశ్వరరెడ్డి మూలి నిర్మిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శనివారం టీజర్ విడుదలైంది. ఒక్క నిజం దాచి పెట్టి కథానాయకుడిగా పెళ్లి చేస్తే ఏం జరిగిందన్న ఆసక్తికర అంశానికి వినోదాన్ని జోడించి ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ఝాన్సీ, మురళీధర్‌గౌడ్, ఆనంద్, అంజిమామ, శివానంద్, కోట జయరామ్ తదితరులు నటిస్తున్నారు.






## హాలీవుడ్‌లో మైఖేల్ మూవీ చరిత్ర

పాప్ సింగర్ మైఖేల్ జాక్సన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన బయోపిక్ 'మైఖేల్' ప్రపంచవ్యాప్తంగా సరికొత్త రికార్డులు సృష్టిచింది. ఇప్పటివరకు మ్యూజిక్ బయోపిక్ చిత్రాలలో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా ఉన్న 'బోహేమియన్ రాప్సోడి' రికార్డును ఈ చిత్రం తాజాగా దాటేసింది. హాలీవుడ్ మీడియా కథనాల ప్రకారం, 'మైఖేల్' సినిమా ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 911.9 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,673 కోట్లు) భారీ వసూళ్లను రాబట్టింది. దీంతో గతంలో 910.9 మిలియన్ డాలర్ల లైఫ్‌టైమ్ కలెక్షన్లతో అగ్రస్థానంలో ఉన్న 'బోహేమియన్ రాప్సోడి'ని ఇది వెనక్కి నెట్టి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. మరోవైపు 2022లో వచ్చిన ఎల్విస్ ప్రెస్లీ బయోపిక్ 'ఎల్విస్' రికార్డులను కూడా ఈ చిత్రం బద్దలు కొట్టింది. ఈ సినిమాకు ఆంటోయిన్ ఫుక్వా దర్శకత్వం వహించగా.. జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్‌లో నటించాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# భూముల సమస్యలను త్వరగా పరిష్కరించాలి- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

అక్షరకలం నల్గొండ

ఫారెస్ట్, రెవిన్యూ భూముల సమస్యలు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన తిరుమలగిరి సాగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫారెస్ట్ భూములు, రెవిన్యూ భూములకు సంబంధించిన సమస్యలు ఏవైనా పెండింగ్‌లో ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ఫైళ్లను పరిశీలించి, ఫారెస్ట్ భూములు, రెవిన్యూ భూములకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. భూముల యాజమానులు, సరిహద్దులు, గెజిట్ నోటిఫికేషన్లు, సంబంధిత పత్రాలు సక్రమంగా ఉన్నాయా లేదా అనే అంశాలపై అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఫారెస్ట్ మరియు రెవిన్యూ శాఖల మధ్య ఉన్న భూవివాదాలు, ఇతర



సమస్యలు ఏమైనా ఉంటే వాటిని ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని సూచించారు. అలాగే భూ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయంలోని పలు విభాగాల పనితీరును పరిశీలించిన కలెక్టర్, ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ తనిఖీలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి రాజశేఖర్, తహసిల్దార్ అనిల్ కుమార్ కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఈ నెల 18న ఉద్యమకారుల మహాధర్నాను జయప్రదం చేయండి



అక్షర కలం : చిట్యాల

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర ప్రచార కార్యదర్శి చికిలం మెట్ల అశోక్ పిలుపునిచ్చారు. మంగళవారం చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని మండల అధ్యక్షులు ఏనుగు నర్సింహారెడ్డి అధ్యక్షతన ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చితులంమెట్ల అశోక్ మాట్లాడుతూ హామీల సాధనకై చేపట్టే ఈ ధర్నాకు ఉద్యమకారులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు.
తెలంగాణ ఉద్యమకారుల వేదిక గ్రామ కమిటీ ఎన్నిక?ఈ సందర్భంగా వెలిమినేడు గ్రామశాఖతో పాటు మండల నూతన బాధ్యులను ఎన్నుకున్నారు.? టీయూవీ వెలిమినేడు గ్రామశాఖ అధ్యక్షుడిగా పెద్ది రాఘవరెడ్డి , ?ప్రధాన కార్యదర్శిగా నాంతి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అనంతరం మండల ఉపాధ్యక్షుడుగా చామల. వీరేశం
?ప్రధాన కార్యదర్శిగా సామ. రాంరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఓటు అనేది సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

## అభివృద్ధి జరగాలంటే మంచి నాయకున్ని ఎన్నుకోవాలి

### బిఎల్ఏ శిక్షణ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

అక్షరకలం, చౌటుప్పల్

మునుగోడులో ఓటు విలువ పెరిగిందని,ఇతర ప్రాంతాలలో ఓటు ఉన్నప్పటికీ మునుగోడు లోనే ఓటు ఉంచుకోవాలనే ఒక బ్రాండ్ క్రియేట్ అయిందని,అభివృద్ధి జరగాలంటే మంచి నాయకున్ని ఎన్నుకోవాలని మంచి నాయకున్ని ఎన్నుకోవాలంటే ఓటు హక్కు ఉండాలని, ప్రతి ఒక్కరికి ఆ ఓటు హక్కు ఉండేలా క్షేత్రస్థాయిలో బిఎల్ఏలు సీరియస్ గా పని చేయాలని అన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఈనెల 25 నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించే ఓటర్ ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై జరిగిన మునుగోడు నియోజకవర్గ వ్యాప్త బూత్ లెవెల్ ఏజెంట్స్( బిఎల్ఏ) ల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఏ లు క్షేత్రస్థాయిలో చేయాల్సిన పనులపై పిసిసి సర్ ప్రక్రియపై నియమించిన మాస్టర్ ట్రైనర్ నుమాన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఓటర్లు,మ్యాపింగ్ అయిన ఓటర్లు,అన్ మ్యాపింగ్ అయిన



ఓటర్లు ఓటు తొలగించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు,కొత్తగా ఓటర్ నమోదు చేసుకునే వారికి సూచనలు,ఇతర ప్రాంతాల్లో ఓటు ఉండి ఇక్కడ ఓటు ఉన్నప్పటికీ వారి విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో చర్చించారు. ఓటరు సమగ్ర సవరణ ప్రక్రియలో పలు అంశాలపై సందేహాలను బిఎల్ఏలు మాస్టర్ ట్రైనర్ నూమన్ ని అడుగగా అడిగిన ప్రతి సందేహాన్ని నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత అధ్యక్షత వహించగా,మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా వన్ మ్యాపింగ్ ఓట్లతో కలుపుకొని మార్పులు చేర్పులు తప్పులు ఉన్న ఓటర్ల సంఖ్య 91 వేల వరకు ఉన్నదని దీనిని బిఎల్ఏలు సీరియస్ గా తీసుకొని ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగించకుండా పనిచేయాలన్నారు ఎ ఐ సి సి కోఆర్డినేటర్ రుద్ర సంతోష్.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బిఎల్ ఏ లతోపాటు మున్సిపాలిటీల చైర్మన్లు,మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీపీలు,ముఖ్య నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్) విజయవంతానికి బీఎల్ఓల పాత్ర కీలకం....

## - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

మెదక్/ కొల్చారం జూన్16(అక్షర కలం):-

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో లో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారుల పాత్ర (బీఎల్ఓలు) కీలకం అని వివరించారు. జూన్ 25 నుంచి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్ - స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) ప్రక్రియ ప్రారంభం కానుందన్నారు. మరణించిన వారిని, శాశ్వతంగా వలస వెళ్లిన వారిని, డూప్లికేట్ ఓట్లను తొలగించి పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశమన్నారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించనున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రతి బీఎల్ఓ తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించాలని కలెక్టర్ సూచించారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన డిక్లరేషన్ ఫారాలను ప్రతి ఓటరుకు అందజేసి, వాటి స్వీకరణకు సంబంధించిన అంగీకార పత్రాన్ని (అక్నాలెడ్జ్మెంట్) తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క అర్హుడి ఓటు తొలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్



ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ( బి ఎల్ ఓ ఎస్ ) ఇంటింటికీ తిరిగి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, ఓటర్ల వివరాలను సేకరిస్తారన్నారు. సేకరించిన సమాచారం ఆధారంగా జూలై 31న ముసాయిదా (డ్రాఫ్ట్ ) ఓటర్ల జాబితాను అధికారులు ప్రదర్శిస్తారన్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, పేర్ల తొలగింపు (లేదా) సవరణలకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అక్టోబర్ 1, 2026 నాటికి ఓటర్ల తుది జాబితా ప్రకటన ఉంటుందన్నారు. డివిజన్, ఏఈఆర్ఓ స్థాయిలలో కూడా శిక్షణ తరగతులు నిర్వహించాలని, ఎస్ఐఆర్ లో ఉన్న అన్ని మాడ్యూల్స్ పై బీఎల్ఓలు అవగాహన కలిగి ఉండాలన్నారు. చాలా జాగ్రత్తగా ఎక్కడ కూడా తప్పు జరగకుండా ఈ ప్రక్రియను చేపట్టాలని, ఈ ప్రక్రియపై విస్తృత ప్రచారం కల్పించాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

# కాంగ్రెస్‌పై జగదీష్ రెడ్డి గర్జన

## రేవంత్ ఓ హైబ్రిడ్ సీఎం

### దేవరకొండ బీఆర్ఎస్ బూత్ స్థాయి ఏజెంట్ల శిక్షణలో మాజీ మంత్రి ఫైర్

### ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, రవీంద్ర కుమార్‌లతో కలిసి శ్రేణులకు దిశా నిర్దేశం

అక్షరకలం దేవరకొండ

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. స్థానిక సాయి శివ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ స్థాయి ఏజెంట్ల శిక్షణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, బీఆర్ఎస్ ముఖ్య నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా నేతలు వేగవంతం చేశారు.

**హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకునే మూర్ఖుడు మన సీఎం...**

సమావేశంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. “లక్ష మంది చంద్రబాబులు, లక్ష మంది మోదీలు కలిస్తే వచ్చే హైబ్రిడ్ ముఖ్యమంత్రే రేవంత్ రెడ్డి” అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. హిట్లర్‌ను ఆదర్శంగా చెప్పుకునే మూర్ఖుడు మనకు సీఎం కావడం రాష్ట్ర దౌర్భాగ్యమన్నారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి పైకి తిట్టుకుంటూ లోపల డ్రామాలు ఆడుతున్నారని, అందులో భాగమే మీనాక్షి నటరాజన్‌ను రాజ్యసభకు రాకుండా చేయడం అని విమర్శించారు.

**ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు..**

అధికారులు గదుల్లో కూర్చొని గుట్టుచప్పుడు కాకుండా ప్రీ-మ్యాపింగ్ ప్రక్రియను నిర్వహించడాన్ని బీఆర్ఎస్ నేతలు తప్పుపట్టారు. బీహార్ ఎన్నికల కమిషన్ తీరుపై కూడా తమకు అనుమానాలు ఉన్నాయని, తేజస్వి యాదవ్ గెలుస్తాడని అన్ని సర్వేలు చెప్తే అక్కడ బీజేపీ ఎలా గెలిచిందని ప్రశ్నించారు. దేవరకొండలో బీఆర్ఎస్‌కు తిరుగులేని ప్రజా మద్దతు ఉందని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా ఇక్కడ గులాబీ జెండా ఎగరడం ఖాయమని నేతలు ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా కదంతొక్కాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం...**

గతంలో కేసీఆర్ నిరంతరాయంగా ఇచ్చిన కరెంట్‌ను కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా ఇవ్వలేకపోతోంది. రోడ్లకు తట్టెడు మట్టి కూడా పోయలేని చేతగాని స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. అధికారులే తన మాట వినడం లేదని స్వయంగా ముఖ్యమంత్రే ఒప్పుకుంటూ తన అసమర్థతను బయటపెట్టుకున్నారని మాజీ మంత్రి ఫైర్ అయ్యారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ అలర్ట్.. నిర్లక్ష్యం చేస్తే ఓటు హక్కు ప్రమాదంలో

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయం మరియు భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియ ప్రస్తుతం సర్వత్రా హాట్ టాపిక్ గా మారింది. ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరును కుటుంబ ప్రాతిపదికన ధృవీకరించే పనులు తెలంగాణ వ్యాప్తంగా వేగంగా సాగుతున్నాయి. ముఖ్యంగా 2002 ఓటర్ జాబితాను ప్రామాణిక ఆధారంగా తీసుకుని ప్రస్తుత ఓటర్ల వివరాలను పరిశీలించడం రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చకు దారితీసింది. ఈ ప్రక్రియలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా భవిష్యత్తులో ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని అధికారులు, నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2002 ఓటర్ జాబితా ఆధారంగా జరుగుతున్న ఈ ప్రక్రియలో.. ఆ తర్వాత ఓటరుగా నమోదైన యువత, వివాహానంతరం ఇతర ప్రాంతాలకు వెళ్లిన మహిళలు, వలస కుటుంబాలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అప్పట్లో నమోదైన ఓటర్లు, వారి కుటుంబ సభ్యులు, వారసుల వివరాలను ప్రస్తుత జాబితాతో సరిపోల్చి నిజమైన ఓటర్లను గుర్తించే ప్రయత్నం జరుగుతోంది. ఈ విధానం ద్వారా డూప్లికేట్ పేర్లు, తప్పు నమోదులు, అసంబద్ధ ఓటర్లను తొలగించి ఎన్నికల జాబితాను మరింత పారదర్శకంగా మార్చనున్నారు.వివాహిత మహిళలు తప్పక తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే, 2002 తర్వాత వివాహం చేసుకుని భర్త నివాస ప్రాంతానికి (తెలంగాణలోని




ఇతర జిల్లాలకు లేదా ఇతర ప్రాంతాలకు) వెళ్లిన మహిళల పేర్లు సహజంగానే పాత జాబితాలో ఉండవు. అలాంటి వారు తమ పుట్టిన ఊరు లేదా పట్టణంలోని 2002 ఓటర్ జాబితాలో తల్లిదండ్రుల పేర్లు గుర్తించాలి. ఆ జాబితాలోని పేజీ నంబర్, సీరియల్ నంబర్ వివరాలను ప్రస్తుతం తాము నివసిస్తున్న ప్రాంతంలోని బూత్ లెవెల్ ఆఫీసర్ (బీఎల్ఓ) కు అందిస్తే మ్యాపింగ్ ప్రక్రియ పూర్తవుతుంది. ఈ మ్యాపింగ్ ప్రక్రియను ప్రధానంగా మూడు రకాలుగా చేపట్టారు. మొదటిది సెల్ఫ్ మ్యాపింగ్.. 2002లో ఓటరుగా ఉండి, ప్రస్తుతం కూడా ఓటరుగా కొనసాగుతున్న వారికి ఇది వర్తిస్తుంది. రెండవది యూత్ ప్రొజెనీ.. 2002 నాటికి ఓటు వయస్సు లేకపోయినా, ప్రస్తుతం ఓటరుగా ఉన్న యువత తమ తల్లిదండ్రులు లేదా తాతయ్య, నానమ్మల ఆధారంగా అనుసంధానం చేసుకోవచ్చు. మూడవది సెల్ఫ్ ప్రొజెనీ.. 2002లో అర్హత ఉన్నప్పటికీ అప్పట్లో పేరు నమోదు చేసుకోని వారు, కుటుంబ ఆధారాలతో తమ వివరాలను అనుసంధానం చేసుకోవాలి.తెలంగాణ వ్యాప్తంగా ప్రతి గ్రామం, జీహెచ్ఎంసీ తదితర నగరపాలక సంస్థల వార్డుల పరిధిలో బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్ఓ) ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. అయితే, ప్రతి కుటుంబం యొక్క పూర్తి పరిస్థితి వారికి తెలియకపోవచ్చు కాబట్టి, ఓటర్లే స్వయంగా ముందుకు వచ్చి తమ వివరాలను సరిచూసుకోవాలి. ఓటర్ ఐడీ, కుటుంబ సభ్యుల వివరాలు, అవసరమైతే 2002 జాబితా కాపీని వెంట తీసుకెళితే ఈ ప్రక్రియ సులభంగా మరియు త్వరగా పూర్తవుతుంది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది రాజ్యాంగం పౌరుడికి ఇచ్చిన అత్యంత అమూల్యమైన ఆయుధం. ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే శక్తి ఓటరుకి మాత్రమే ఉంది కాబట్టి, "తర్వాత చూద్దాంలే" అనే నిర్లక్ష్య ధోరణి వీడాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఈ ప్రక్రియలో పాల్గొంటున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు, ప్రతి కుటుంబం తమ పాత, ప్రస్తుత వివరాలను వెంటనే పరిశీలించుకుని ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసుకోవాలి.

# ముస్సోరిలో విశాఖకు చెందిన టెక్కీ మృతి

### భర్తతో కలసి విహార యాత్రకు వెళ్లిన రాధాగాయత్రి

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**న్యూఢిల్లీ,**

ఢిల్లీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న 27 ఏళ్ల రాధా గాయత్రి ముస్సోరీలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందిన ఘటన కలకలం రేపుతోంది. భర్తతో కలిసి విహారయాత్రకు వెళ్లిన ఆమె ముస్సోరీలోని హోమ్‌స్టే గదిలో విగతజీవిగా మారారు. మృతురాలిని పి. రాధా గాయత్రిగా గుర్తించారు. ఆమె భర్త సౌమ్య శ్రీచరణ్‌తో కలిసి సెలవులు గడిపేందుకు ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీకి వెళ్లారు. రాధా గాయత్రి, శ్రీ చరణ్ ఇద్దరూ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నానికి చెందిన వారు. వీరికి 2025 నవంబర్ 8న వివాహం జరిగింది. గాయత్రి ఢిల్లీలో నివసిస్తూ గురుగ్రామ్‌లోని ఒక ఐటీ సంస్థలో పనిచేస్తున్నారు. ఆమె భర్త శ్రీచరణ్ పుణెలో ఐటీ సంస్థలో పని చేస్తున్నారు. వీరిద్దరూ జూన్ 14 రాత్రి ముస్సోరీలోని కియానా హోమ్‌స్టేకు చేరుకున్నారు. భర్త చెప్పిన వివరాల ప్రకారం.. వారిద్దరూ ఆ రాత్రి మద్యం సేవించి, తెల్లవారుజామున 3:30 గంటలకు నిద్రపోయారు. శ్రీచరణ్ ఉదయం నిద్రలేచి చూసేసరికి.. గాయత్రి నగ్నంగా, స్పృహ లేకుండా, నేలపై పడి ఉంది. ఆమె ముక్కు నుంచి రక్తం కారుతోంది. హోమ్‌స్టే సిబ్బంది ముస్సోరీ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు 108 అంబులెన్స్‌తో కలిసి ఆ ప్రదేశానికి చేరుకున్నారు. అంబులెన్స్ సిబ్బంది ఆమెను పరీక్షించి, మరణించినట్లు ధ్రువీకరించారు. గాయత్రి మృతదేహం నేలపై బట్టలు లేకుండా పడి ఉందని, పరుపుపై రక్తపు మరకలు కనిపించాయని, గదిలో రెండు ఖాళీ మద్యం సీసాలు, ఆహార పదార్థాలు లభ్యమయ్యాయని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం డెహ్రాడూన్‌లోని కరోనేషన్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# బీసీలపై కక్షపూరిత చర్యలకు పాల్పడ్డ జగన్

### అమర్‌నాథ్ గౌడ్ హత్యే ఇందుకు నిదర్శనం

### మంత్రి లోకేశ్ ఘాటు విమర్శలు

**అమరావతి,**

జగన్ హయాంలో బీసీలకు అన్యాయం జరిగిందని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఫైర్ అయ్యారు. వైసీపీ హయాంలో బీసీలపై కక్షపూరిత చర్యలకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. బీసీలు అంటే జగన్‌కు ఎంత కక్షో అమర్నాథ్ గౌడ్ సజీవదహనం నిరూపించిందని పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలపై గొడ్డలి పార్టీ కక్షగట్టిందని ధ్వజమెత్తారు. మంగళవారం అమరావతి వేదికగా మీడియాతో మంత్రి లోకేశ్ మాట్లాడారు. తన అక్కను గొడ్డలి పార్టీ నేతలు వేధిస్తుంటే ప్రశ్నించినందుకు జూన్ 15, 2023న బడికి వెళ్తున్న 15ఏళ్ల బీసీ బాలుడు అమర్నాథ్ గౌడ్‌ను దారుణంగా కొట్టి, కట్టేసి సజీవ దహనం చేశారని మండిపడ్డారు.నాడు గొడ్డలి పార్టీ నిందితులను రక్షించేందుకు ప్రయత్నించిందని మంత్రి లోకేశ్ ఆగ్రహించారు. అన్యాయంగా అమర్‌నాథ్ గౌడ్‌ని చంపేశారని.. ఆయన మృతిచెంది మూడేళ్లు అవుతోందని తెలిపారు. గొడ్డలి పార్టీ వల్ల అన్నివిధాలా నష్టపోయిన అమర్నాథ్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి నారా లోకేశ్ భరోసా కల్పించారు. వైసీపీ పైశాచికత్వానికి పరాకాష్ట అమర్నాథ్ గౌడ్ హత్య అని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. ఐదేళ్ల పాలనంతా బడుగు బలహీన వర్గాలను వేధించడమేనని ఆగ్రహించారు. చేయాల్సిన అరాచకాలన్నీ చేసి ఇప్పుడు వైసీపీ నేతలు నీతులు చెబుతున్నారని విమర్శించారు. కుట్రలతో రాష్ట్రంలో అలజడులే అజెండాగా జగన్ రెడ్డి అడుగులేస్తున్నారని దుయ్యబట్టారు. అమర్నాథ్ గౌడ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు మంత్రి కొల్లు రవీంద్ర.

# బిజెపికి లబ్ధి చేకూర్చేలా సర్ ప్రక్రియ

### కేంద్రానికి తొత్తుగా మారిన ఎన్నికల సంఘం

### బెంగాల్లో 92 లక్షల ఓట్ల తొలగింపే నిదర్శనం

### బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో పిసిసి చీఫ్ విమర్శలు

**సంగారెడ్డి,**

కేవలం బిజెపికి లాభం చేకూర్చేలా సర్ ప్రక్రియ సాగుతోందని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మతతత్వ పార్టీలకు ప్రయోజనం చేకూరేలా ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించే కుట్ర జరుగుతుందని విమర్శించారు. మంగళవారం సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్‌పై బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్‌లో ఎస్ఐఆర్ పేరుతో 92 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని వివరించారు. ఈ పక్రియలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జగ్గారెడ్డితోపాటు తన ఓటు గల్లంతు అయినా ఆశ్చర్య పోనక్కర్లేదని వ్యంగ్యంగా అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని ,అలాంటి దేశంలో కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకి తొత్తుగా మారిందని ఆరోపించారు. 2002లో ఎస్ఐఆర్ పక్రియ పారదర్శకంగా జరిగిందని.. కానీ ప్రస్తుతం వారికి ఓట్లు పడవనుకుంటే వాటిని తొలగిస్తుందన్నారు. తమ ఓట్లు క్షేమంగా ఉండాలంటే బీఎల్ఏ కీలకంగా పని చేయాల్సి ఉంటుందని చెప్పారు. రాజకీయాల్లో తనకు దామోదర రాజనర్సింహ ఓనమాలు నేర్పించారని గుర్తు చేసుకున్నారు. ఈ దేశంలో అతికొద్దిమంది నిజాయితీ పరుల్లో మీనాక్షి నటరాజన్ ఒకరని పేర్కొన్నారు. అకారణంతోనే ఆమె రాజ్యసభ నామినేషన్ పత్రాన్ని తిరస్కరించారని తెలిపారు. బీజేపీ వాళ్లకి కనికరం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతరం అధికారంలో ఉండి చక్రవర్తుల్లా ఉండాలని బీజేపీ నేతలు అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మీ కంటే పెద్ద చక్రవర్తులే నేలమట్టం అయ్యారు.. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు ఎంత..? అని ప్రశ్నించారు. అధికారం శాశ్వతం అనుకుంటే.. వారు మూర్ఖులే అవుతారన్నారు. దేవుళ్లకు ఎవరు వ్యతిరేకం కాదు.. కానీ దేవుడి పేరు చెప్పనిదే ఆరోపించారు. మీ సానుభూతి తమకేం అవసరం లేదని పవన్‌కు స్పష్టం చేశారు. మీ కుట్రలు ప్రజలు గమనిస్తున్నారని పవన్‌కు సూచించారు. తెలంగాణ వచ్చినప్పుడు 10 రోజులు అన్నం తినలేదని పవన్ వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ 12 ఏళ్లలో తెలంగాణకు ఏం చేశారో చిట్టా ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. కేంద్రం నుంచి రాష్టానికి ఇంకా నిధులు రావాల్సి ఉందన్నారు. విభజన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చలేదంటూ కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు మీరు సబర్మతి కట్టుకో వచ్చు.. తాము మూసి




బీజేపీ వాళ్లకు ఓట్లు పడవన్నారు. ఏడాదిలో చాలాసార్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పూజలు నిర్వహిస్తారని.. కానీ దేవుళ్ల పేరుతో తాము ఓట్లు అడిగమన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని.. ఉన్న ఉద్యోగాలను తీసేస్తున్నారంటూ కేంద్రంపై టీపీసీసీ చీఫ్ నిప్పులు చెరిగారు. ఇకపోతే జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెనుక బీజేపీ ఉందని టీపీసీసీ చీఫ్ విమర్శించారు. కమలం పార్టీ ఆడించినట్టే.. ఆయన ఆడుతున్నారని ప్రక్షాళన చేస్తామంటే నిధులు ఇవ్వరని అసహనం వ్యక్తం చేశారు. వీటికి సమాధానం చెప్పాలంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి స్పష్టం చేశారు. ఓ వైపు బీజేపీ, మరో వైపు బీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ, టీజీఐఐసీ చీఫ్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు.

# జూలై 19నుంచి ఉజ్జయినీ మహంకాళి బోనాలు

### ఆహ్వాన పత్రికను మంత్రి పొన్నంకు అందచేత

**హైదరాబాద్,**

:తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానం ఆషాఢ బోనాల జాతర మహోత్సవాలకు ముస్తాబవుతోంది. ఈ ఏడాది నిర్వహించబోయే వార్షిక బోనాల జాతర కార్యక్రమాల అధికారిక షెడ్యూల్ వివరాలను ఆలయ చైర్మన్, అర్చక బృందం కలిసి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి అందజేశారు. జాతరను అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించేందుకు వీలుగా ముందస్తు ఏర్పాట్లపై చర్చించేందుకు ఈ వివరాలను మంత్రికి సమర్పించారు. ఆలయ దేవస్థానం ప్రకటించిన అధికారిక షెడ్యూల్ ప్రకారం.. జూలై 19వ తేదీ ఆదివారం సాయంత్రం 4:00 గంటలకు అమ్మవారి ఘటోత్సవం కార్యక్రమంతో ఈ మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. అనంతరం, జాతరలో అత్యంత కీలకమైన ప్రధాన బోనాల ఉత్సవాన్ని ఆగస్టు 2వ తేదీ ఆదివారం తెల్లవారుజామున 4:00 గంటల నుంచే ప్రారంభించనున్నారు.

# చిన్నారి జ్ఞానేశ్వరి మిస్సింగ్‌పై ముమ్మర దర్యాప్తు

### సంచార జాతులను విచారిస్తున్న పోలీసులు

**కాకినాడ,**

కాకినాడ జిల్లా తుని చిన్నారి జ్ఞానేశ్వరి కేసుపై పెద్దాపురం డీఎస్పీ తిలక్ కీలక విషయాలు వెల్లడించారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. మంగళవారం డీఎస్పీ తిలక్ మీడియాతో మాట్లాడారు. 35 నిమిషాల వ్యవధిలో బాలిక మిస్సయిందని చెప్పుకొచ్చారు. చిన్నారి జ్ఞానేశ్వరి సమాచారం తెలిసిన వెంటనే గాలింపు చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. జీడీ పిక్కలు ఏరుకునే వారిని కూడా పిలిచి చిన్నారి గురించి విచారించామని తెలిపారు. పాప మిస్సయిన చోట బొమ్మలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. చిన్నారికి సంబంధించి తప్పుడు వార్తలను ప్రచురించే వారిపై లీగల్‌గా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తిలక్ హెచ్చరించారు. పాపను జంతువులు తీసుకెళ్లాయనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నామని వివరించారు. జీడి పిక్కలను ఏరుకునే సంచార జాతుల వారిపై నిఘా పెట్టి విచారణ చేస్తున్నామని తెలిపారు. చిన్నారి జ్ఞానేశ్వరి కుటుంబం పెంచుకుంటున్న కుక్కకు నాలుగు రోజులుగా ఎలాంటి ఆహారం లేకపోవడంతోనే చనిపోయిందని వెల్లడించారు. కుక్క పోస్టుమార్టం రిపోర్టు రెండు రోజుల్లో వస్తుందని డీఎస్పీ తిలక్ పేర్కొన్నారు.

# పారదర్శకంగా యూరియా పంపిణీ

### ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఇంటినుంచే బుకింగ్


### ఇప్పటికే 4.06 లక్షల మంది రైతులకు లబ్ధి

### క్యూ లైన్లు కట్టాల్సిన దుస్థితి రాకుండా నిర్ణయం

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**కామారెడ్డి,**

:రైతులకు పారదర్శకంగా యూరియా పంపిణీ చేస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో మంత్రి మాట్లాడుతూ.. క్యూ లైన్లు అవసరం లేకుండా ఇంటి నుంచే యూరియా బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని రైతులకు కల్పిస్తామన్నారు. ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఇప్పటికే 4.06 లక్షల మంది రైతులు బుకింగ్ చేసుకున్నారని వివరించారు. మొత్తం13.22 లక్షల యూరియా బస్తాల బుకింగ్ చేసుకుంటే.. 84.6 శాతం పంపిణీ పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్రంలో 90.22 లక్షల యూరియా బస్తాల భారీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రైతుల సూచనలతో ఫర్టిలైజర్ యాప్‌లో నిరంతర మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. స్మార్ట్ ఫోన్ లేని రైతులకు టోల్ ఫ్రీ ద్వారా యూరియా బుకింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పించామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ టోల్ ఫ్రీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ యాప్ వినియోగంలో నిజామాబాద్ జిల్లా రైతులు రాష్ట్రంలో ముందంజలో ఉన్నారని ప్రశంసించారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్, అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకే ఈ డిజిటల్ విధానం అమల్లోకి తీసుకొచ్చినట్లు వివరించారు. నిజమైన రైతులకు మాత్రమే ఎరువులు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం ఉన్నా యూరియా కొరత రానివ్వమని రైతులకు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల భరోసా కల్పించారు. పెద్ద రైతులు ఆందోళన చెంద వద్దని.. అందరికీ సమానంగా ఎరువుల పంపిణీ చేస్తామన్నారు. అధిక యూరియా వినియోగం భూసారానికి హానికరం అని రైతులను ఆయన హెచ్చరించారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది తక్కువ వర్షాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రైతులకు స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలంటూ రైతులకు మంత్రి తుమ్మల సూచించారు. అధిక నీటి అవసరం ఉన్న వరికి బదులు ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల వైపు వెళ్లాలని రైతులకు స్పష్టం చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో రైతాంగానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా కల్పించారు.



# తండ్రి మందలించాడని యువకుడు ఆత్మహత్య

అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం



తండ్రి మందలించాడనే మనస్తాపంతో ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రామన్నపేట ఎస్ఐ డి. నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం దుబ్బాక గ్రామానికి కంబాలపల్లి సాయిచరణ్ (23) ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాడు. ప్రస్తుతం ఎలాంటి పని చేయకుండా ఖాళీగా ఇంట్లోనే ఉంటుండటం తో ఏదైనా పని చూసుకుని స్థిరపడవచ్చు కదా" అని తండ్రి అంజయ్య అతడిని మందలించాడు. ?దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన సాయిచరణ్ సోమవారం రాత్రి అందాజగా 08:30 గంటల సమయంలో ఎవరూ లేని తమ పాత ఇంట్లోకి వెళ్లాడు. అక్కడ చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ప్రాణాలు విడిచాడు అని తెలిపారు. ?మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ డి. నాగరాజు తెలిపారు.

# జమ్ములమ్మ గుడికి సొంత నిధులు మంజూరు చేసిన మాజీ మంత్రి

5 ఐదు లక్షల రూపాయలు

గ్రామ దేవతలు పట్టణ ప్రజలకు రక్షణ కవచాలు.

మృగశిర కార్తీ సందర్భం గా జమ్ములమ్మ దేవతకు

-మాజీ మంత్రి ప్రత్యేక పూజలు.



వనపర్తి అక్షర కలం ప్రతినిధి వై రమేష్;

వనపర్తి; మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మృగశిర కార్తీ సందర్భంగా 23వ వార్డులో జమ్ములమ్మ ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గతములో దేవాలయ నిర్మాణానికి (5) ఐదు లక్షల రూపాయలు కేటాయించి అభివృద్ధికి కృషి చేశామని భవిష్యత్తులో ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అభివృద్ధి చేస్తామని అన్నారు. పట్టణ ప్రజలు జమ్ములమ్మ దేవత ఆశీస్సులతో పాడి పంటలతో సుఖసంతోషాలతో సౌభాగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి ని ప్రత్యేకంగా ఆహ్వానించిన నాయకులు మెకానిక్. శ్రీను,ఉంగ్లం. తిరుమల్ , నందిమల్ల.శారదా అశోక్ ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల.అశోక్ సబ్బిరెడ్డి యుగంధర్ రెడ్డి, శ్రీనివాసుపురం నరసింహ, వీర సాగర్,సూర్యవంశం.గిరి,చిట్యాల.రాము,పెద్దముక్కలరవి, ఇమ్రాన్,ముని కుమా ్, చెన్నారెడ్డి, సబ్బిరెడ్డి.రవీందర్ రెడ్డి, ఎంట్ల.శ్రీను, గౌనికాడి. యాదయ్య,తోట.శ్రీను, కుమ్మరి రామస్వామి తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులను పట్టించుకోని బిజెపి నాయకులు

అక్షర కలం సిద్దిపేట జూన్ 16:



మంగళవారం రోజున దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం తరపున సెంట్రల్ గవర్నమెంట్ బిజెపి పార్టీ నీ సూటిగా ప్రశ్నించడం జరిగింది. అసలు దేశ రాజకీయాలలో మరియు రాష్ట్రాల రాజకీయాలలో బిజెపి పాత్ర ఏంటి బిజెపి పార్టీకి వికలాంగులు అంటే ఎవరో తెలుసా బిజెపి పార్టీలో ఉన్నవారు ఒక సభలో కూడా ఏ ఒక్క నాయకుడు వికలాంగుల కొత్త పెన్షన్ జూన్ 2 తారీఖున విడుదల చేస్తానన్న దాని గురించి ప్రశ్నించింది లేదు తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులకు జరుగుతున్న అన్యాయంపై బిజెపి ఎంపీలు ఏ ఒక్కరు కూడా ప్రశ్నించిందే లేదు అసలు తెలంగాణ రాష్ట్రంలోనే ఇలా దివ్యాంగులకు అన్యాయం జరుగుతుంటే చూస్తున్న బిజెపి నాయకులు అసలు దేశంలో దివ్యాంగులకి ఏం ఒరగబెడుతున్నారని చెప్పేసి పత్రిక ముఖంగా కెమ్మసారం అశోక్ మండిపడ్డారు మొన్న జరిగిన బడ్జెట్ సమావేశంలో కూడా ఏ ఒక్క బీజేపీ ఎమ్మెల్యే కానీ ఎంపీ కానీ నోరు విప్పలేదు

## నిత్య అన్నదానం ఎదురుగా రోడ్డు దుస్థితి.

ఆగ్రహంవ్యక్తంచేసినభక్తులుమరియు పట్టణ ప్రజలు.

అక్షర కలం / భద్రాచలం



దక్షిణఅయోధ్యగాపేరుపొందినభద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నిత్య అన్నదాన సత్రం ఎదురు ఉన్న రోడ్డు పై నిర్మించిన డ్రైనేజ్ పై ఉన్న సిమెంట్ దిమ్మపగిలికృంగిపోయింది. రామభక్తులుమరియువాహనదారు లుచాలాఇబ్బందులుపాలవుతున్నారు,పల్లంగాఉం డేఈప్రాంతంచిన్నపాటివర్షానికినీరువచ్చిఅ క్కడచేరుతాయి. ఆ సమయంలో రోడ్డు అస్సలు కనిపించదు, పెనుప్రమాదంజరిగేఅవకాశం ఉందిఅనిభద్రాచలంరామయ్య దర్శనం కోసం వచ్చే భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కావునదయచేసివార్డు మెంబర్,గ్రామపంచాయతీఅధికారులు మరియు సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకొని తక్షణమే డ్రైనేజ్ పై పాత కృంగిపోయిన సిమెంట్ దిమ్మలను తీసివేసి వాటి ప్రదేశంలో సరైన కొత్త సిమెంట్ దిమ్మలను సందు లేకుండా అమర్చే విధంగా ఏర్పాటుచేయాలని భక్తులు మరియు పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు

# విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి పేట్టాలి-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి అక్షర కలం ప్రతినిధి: వై.రమేష్



ప్రభుత్వ పాఠశాలల్లో గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,హరిజనవాడ ప్రభుత్వ పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో జరుగుతున్న నూతన విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. అలాగే విద్యార్థులకు పంపిణీ చేయుటకు అందిన కొత్త పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్‌ను తనిఖీ చేసి, కొందరు విద్యార్థులకు స్వయంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. వనపర్తి బాలికల ఉన్నత పాఠశాలలో నూతన విద్యార్థుల ప్రవేశాలపై కలెక్టర్ ఆరా తీయగా, ప్రస్తుతం 702 మంది విద్యార్థులు ఉన్నారని, నిన్న పాఠశాల పునఃప్రారంభం కాగా ఇప్పటివరకు 65 మంది విద్యార్థులు కొత్తగా చేరారని తెలిపారు. ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య వెయ్యి దాటుతుందని భావిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగు పరచాలని, ఈ విద్యా సంవత్సరంలో ఈ సబ్జెక్టుల్లో ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలో చేరిన విద్యార్థులకు ప్రవేశ సమయంలోనే అపార్ ఐడీలను రూపొందించాలని, యూ-డైస్ పోర్టల్‌లో విద్యార్థుల వివరాలను సకాలంలో నమోదు చేసి నవీకరించాలని సూచించారు. పాఠశాలలకు అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడలు లేదా ఇతర మౌలిక వసతులు అవసరమైతే జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ద్వారా ప్రతిపాదనలు పంపించాలని, వాటికి అవసరమైన పరిపాలనా అనుమతులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే విద్యార్థుల డ్రాప్ బాక్స్‌లో ఎలాంటి పెండింగ్ అంశాలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో, ఇంచార్జ్ డిఇఓ యాదయ్య, ప్రిన్సిపల్స్ ఉమాదేవి, చంద్రశేఖర్, ఇతర విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతో పని చేయాలి.. ఆదర్శ గ్రామలుగా తీర్చిదిద్దాలి

గ్రామాల అభివృద్ధి లో ఫోరమ్ సమిష్టిగా పని చేయాలి

గ్రామాల అభివృద్ధి లో నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

నారాయణ రావు పేట మండలం ఉప సర్పంచ్ ల ఫోరం ను అభినందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



అక్షర కలం సిద్దిపేట జూన్ 16:

నూతనంగా ఎన్నికైన నారాయణ రావు పేట మండలం ఉప సర్పంచ్ ల ఫోరం సభ్యులు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ని సిద్దిపేట క్యాంపు కార్యాలయం లో కలిశారు. ఈ సందర్భంగా వారికి శాలువా తో సన్మానించి అభినందించారు. ఉప సర్పంచ్ ల ఫోరం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయమని ఇదే స్ఫూర్తి తో ఐక్యత తో కలసికట్టుగా గ్రామాల అభివృద్ధి లో పాటు పడాలని, సిద్దిపేట నియోజకవర్గం ఎన్నో అవార్డు లు సాధించి దేశం లోనే ఆదర్శం గా నిలిచిందని అందులో నారాయణ రావు పేట మండలం లో ఎన్నో ఆదర్శ గ్రామాలు గా తీర్చిదిద్దుకున్నామని చెప్పారు. అభివృద్ధి పై అడుగులు వేస్తు ప్రజల తో మైమైకమై అభివృద్ధి కి పాటు పడాలని, ఆదర్శ గ్రామాలుగా తీరదిద్దాలన్నారు. నిత్యం వినూత్న కార్యక్రమాల చేపట్టే విధంగా ఫోరం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో నూతనంగా ఎన్నికైన ఫోరం అధ్యక్షులు నవీన్ ఫోరం సభ్యులు, మాజీ ఎంపీపీ బాల మల్లు, సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షులు కొనయ్య ఎల్లయ్య, మాజీ సర్పంచ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో గడువు లోపు పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్


వనపర్తి అక్షర కలం ప్రతినిధివై రమేష్,



వనపర్తి మండలంలోని నాగమ్మ తండా గ్రామ పంచాయతీని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మంగళవారం సందర్శించిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణం లో ఉన్న గ్రామ పంచాయతీ భవనం, వీవో భవనాల పనులను పరిశీలించిన నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని ఏఈ (పీఆర్) అధికారికి సూచించారు. పనుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అనంతరం గ్రామ నర్సరీని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్, నర్సరీ నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. మొక్కల సంరక్షణ, వాటి పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఫీల్డ్ ఆఫీసర్, సిబ్బంది ఆదేశాలు జారీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో నర్సరీల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ), ఎంపీడీఓ, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి, ఏఈ (పీఆర్) తదితర అధికారులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను అభినంధించిన పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :



చిన్నారులపై లైంగిక వేధింపులు పోక్సో కేసుల్లో, గంజాయి వంటి తీవ్రమైన చీణూా (ఎన్ డి పి ఎస్ కేసుల్లో బలమైన సాక్ష్యాధారాలు కోర్టుకు సమర్పించడం, ప్రాసిక్యూషన్, పోలీసుల సమన్వయంతో నేరం రుజువు చేయడంలో కీలక పాత్ర పోషిస్తూ... నేరస్థులకు జీవిత ఖైదు, 20 ఏళ్ల జైలు శిక్ష మొదలు అనేక కఠిన కారాగారా శిక్షలు పడేలా కృషి చేసిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జమ్ముల శరత్ కుమార్ రెడ్డి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఏడాదిలో ఇప్పటికే ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదు అయిన ఐదు పోక్సో కేసుల్లో ఖమ్మం అర్బన్ కేసు లో నిందుతుడికి జీవిత ఖైదు, రఘునాథపాలెం కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష, ఖమ్మం రూరల్ రెండు వేర్వేరు కేసులో ఏడు, ఐదు సంవత్సరాల జైలు,రఘునాథపాలెం కేసులో మూడు సంవత్సరాల ఆరు నెలల శిక్ష పడ్డాయి. అదేవిదంగా గంజాయి వంటి 10 చీణూా (ఎన్ డి పి ఎస్ ) కేసుల్లో ఆరు కేసుల్లో 20 ఏళ్ల కఠిన కారాగారా శిక్ష, మరో రెండు కేసుల్లో 10 ఏళ్ల జైలు, ఒక కేసులో ఏడు ఏళ్ల జైలు, రెండు కేసుల్లో ఏడాది వరకు జైలు శిక్ష పడేలా చేయడంలో కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ అభినందించారు.

# పాలకవర్గం సమావేశంలో పాల్గొన్న. ఎమ్మెల్యేడా.,తెల్లం.వెంకట్రావు,



అక్షర కలం / భద్రాచలం

భద్రాచలంగ్రామపంచాయతీకార్యాలయంలోజరిగేపాలకవర్గంసమావేశంలో పాల్గొని పాలకవర్గ సభ్యులకు భద్రాచలంఅభివృద్ధికికోరకుసూచనలు,సలహాలు తెలియజేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.వెంకట్రావు, మాట్లాడుతూ సర్పంచ్ పూనెం.కృష్ణ దొర,కి మరియు వార్డ్ మెంబెర్స్ కు పంచాయతీ ఈ ఓ కి తగుసూచనలు ఇస్తూజరిగేఅభివృద్ధిపనులపైచర్చించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం.కృష్ణదొర,ఉపసర్పంచ్ రత్నం. కవిత,వార్డుసభ్యులుచెంచు.సుబ ్బారావు,బొంబోతుల.రాజీవ్, బొంత.రమణ,బండారు.శరత్ బాబు,నర్రా.వాణి, అబ్బినేని.వీనిల రాణీ,కావూరి.గోపి, పెద్దినేని.లక్ష్మి,కారం.సుజాత,నిట్టా. రాజు,భుక్య.సుశీల,కారం .దుర్గాం ావు,తాటి.ఉదయ్,ఇనమల.అశోక్, సున్నం.ఈశ ్వరి,సున్నం.భూల క్ష్మి, జగ్గా.కుమారి,తుర్రం.మహేష్,ఇర్ప. అనసూయ,మరియుగ్రావ ుపంచాయ ుతీ కార్యనిర్వహణాధికారిశ్రీనివాసరావు,గ్రామపంచాయతీసిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## నార్కట్‌పల్లిలో రోడ్డు ప్రమాదం : వ్యక్తి మృతి

అక్షర కలం: : నకిరేకల్ నియోజకవర్గ

నల్గొండ జిల్లా ?నార్కట్‌పల్లి మండల పరిధిలోని జిందాల్ ఫ్యాక్టరీ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీ లింగోటం గ్రామానికి చెందిన వ్యాపారి పల్లగొర్ల లింగయ్య (50) అక్కడికక్కడే మృతి చెందాడు. ?పోలీసుల వివరాల ప్రకారం లింగయ్య నార్కట్‌పల్లిలో పని ముగించుకుని తన ఎలక్ట్రిక్ స్కూటర్‌పై తిరిగి గ్రామానికి వెళ్తుండగా, హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న ఎర్టిగా కారు వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలై లింగయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి భార్య నాగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మునుగోడుకు చెందిన కారు డ్రైవర్ దోమలపల్లి రాజుపై నార్కట్‌పల్లి ఎస్ఐ పి.విష్ణుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955